Regd No M. 1118

విడిపత్రిక వెల ఒకఅణా

శ్రీ మద్భగవద్గీత
(తంబళ్ళ ముద్రణము)
వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాదుని నాగేశ్వరరావు
పంతులు
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-2-0.
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

ఆంధ్రపత్రిక

320586

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7 0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

The Andhra Patrika, Madras. } సంపుటం 37, సంచిక నెం. 39 వికృతి సం॥ వైశాఖ బ॥ అష్టమి మంగళవారం 9-5-1950 { Founder: K. NageswaraRao

'రష్యాలేనిఐక్యరాజ్యసమితివ్యర్థం; అనర్థదాయకం'

అమెరికా మాజీ అధ్యక్షుడు హూవర్ ప్రతిపాదనకు భారతప్రధాని తీవ్ర ప్రాతికూల్యం

గత చరిత్ర నేర్పిన గుణపాఠాలను విస్మరించరాదని నెహ్రూ హెచ్చరిక: సమితి రేడియోశాఖ ప్రత్యేకప్రసారం

న్యూయార్కు, మే 7: రష్యాను, తదితర కమ్యూనిస్టురాజ్యాలను మినహాయించి, ఐక్యరాజ్యసమితిని పునర్నిర్మించవలెనని యిటీవల అమెరికా మాజీ అధ్యక్షుడు హెర్బర్టు హూవర్ చేసిన ప్రతిపాదనపట్ల భారతప్రధాని పండిట్ నెహ్రూ తీవ్ర ప్రాతికూల్యం వెలిబుచ్చారు. పండిట్ నెహ్రూ, ఇవాళ ఒక ప్రత్యేక రేడియో ప్రసంగంలో "హెర్బర్టు హూవర్ ప్రతిపాదన ఆమోదించేటట్లయితే, యథార్థంగా కొంత ప్రయోజనకరంగా ఉన్న ఒక సంస్థను విచ్ఛిన్నం చేయడం తప్ప మరేమీ జరుగదు. ఈ స్థానాన్ని ఆక్రమించగల సంస్థ మరేది ఉండదు. కాబట్టి, ఏస్వతంత్ర రాజ్యానైనా ఐక్యరాజ్యసమితి నుండి మినహాయించడం, అవివేకవంతమేగాదు, హానికరం గూడా," అని అన్నారు.

ఐక్యరాజ్యసమితి, రేడియో డిపార్టుమెంటువారి కోరికప్రకారం భారత ప్రధాని బ్రాడ్‌కాస్టు ప్రసంగం పంపారు. న్యూయార్కులో బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీవారు, సమితి ప్రత్యేక రేడియో కార్యక్రమ సందర్భంలో, యీ ప్రసంగాన్ని ఇవాళ బ్రాడ్‌కాస్టు చేశారు.

ప్రసంగ పాఠం

పండిట్ నెహ్రూ తమ ప్రసంగంలో యిలా తెలియజేశారు:

"కొన్ని రాజ్యాలను తొలగించి ఐక్యరాజ్యసమితిని పునర్నిర్మించాలనే ప్రతిపాదనచూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఈ ప్రతిపాదన చేసినవారు, అసలు ఐక్యరాజ్యసమితి ప్రయోజనాన్నిగాని, సమితి పేరుతోగల అంతరార్థాన్ని గ్రహించినట్లు లేదు.

ఏ ఉన్నతాశయాలతో సమితి ప్రారంభింపబడిందో, ఆ ఉన్నతాశయాలు నెరవేరనిమాట వాస్తవమే. కాని, అసలు సమితి అసేద ఒకటి ఉన్నంతమాత్రానే, ఆశేష ఉపద్రవాలతోలగి మనం సురక్షితంగా ఉన్నామనడం సంతృప్తిమేమీ లేదు.

"అంతేగాదు యీ నాడు ప్రపంచంలో, వివిధ రాజ్యాలమధ్య శాంతియుత సహకారానికి, ఐక్యరాజ్యసమితి కొంత వరకూ ఆశాజ్యోతి అని నిస్సంశయంగా చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి స్వరూపస్వభావములలో, తీవ్రమైన మార్పులు తెచ్చిపెట్టి, భవిష్యత్తును గురించి పెద్దగా ఆశపెట్టుకోకలగడానికే మీ ఆస్కారం కనిపించదు. సమితికి ప్రత్యామ్నాయంగా మరో ఏర్పాటుకు పూనుకొంటే, మనం యథాస్థితికి వచ్చేశాంగా, విభేదాలున్నప్పటికీ అన్ని రాజ్యాలకు, సమష్టిగా ఒక సంస్థ యేర్పడేలోగా, ఇప్పటికన్న మహాభయంకరమైన

(6- పేజీ చూడుడు)

ఆసియా రాజ్యాలకు కామన్వెల్తు సహాయ నిర్ణయం

సిడ్నీ సమావేశం: స్పెండర్ వివరణ

కాన్బెరా, మే 7: కష్టాలలో ఇరుగుపొరుగువారు ఒకరినొకరు ఆదుకున్నట్టు, కామన్వెల్తు దేశాలు మిత్రధర్మంగా ఆసియా రాజ్యాలకు సాయంచేయ నిశ్చయించినవనీ, మే 15 న ఈ విషయం చర్చించటానికై సిడ్నీలో కామన్వెల్తు సంప్రతింపులసంఘం సమావేశం అవుతుందనీ, ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పెర్సీ స్పెండర్ ఈవేళ ఇక్కడ అన్నాడు.

ఈ సహాయానికి ప్రతిఫలంగా ఆసియా దేశాలవద్ద కామన్వెల్తురాజ్యాలు ఏమీ ఆపేక్షించటం లేదనీ, కామన్వెల్తులోలేని ఇతర దేశ ప్రభుత్వాలనుకూడా ఈ సహాయ కార్యక్రమంలో పాలైతే చేర్చటానికి ప్రయత్నించటం అవుతుందనీ అన్నారు.

ఈ ప్రాంతంయొక్క ఆర్థికాభివృద్ధికి ఒక కార్యక్రమాన్ని తయారుచేయటం ఉత్పత్తిని జీవనప్రమాణాలను పెంచడానికి వివిధదేశాలు చేసుకున్న అభివృద్ధి క్రమాళికలను సమన్వయ పరచటం-కామన్వెల్తు సంప్రతింపుల సంఘం నిర్వర్తించవలసినపని. సమావేశంలో పాల్గొనే ప్రతినిధివర్గాలి తాలూకు ఉన్నతోద్యోగులు మే 11 న సమావేశమై తొలి సంప్రతింపులు జరుపుతారు.

"అగ్నేయాసియా సభ కమ్యూనిస్టు వ్యతిరేకం కాదు"

జనరల్ రోమ్యులో ప్రకటన

సాన్‌ఫ్రాన్సిస్కో, మే 7: ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు జనరల్ కార్లోస్ పి. రోమ్యులో శాన్‌ఫ్రాన్సిస్కో మీదుగా ఈవేళ మనిలా వెళ్లాడు. మే 26 వ ప్రారంభం కానున్న ఆగ్నేయ ఆసియా దేశాల సమావేశం ఎవరికీ ప్రతికూలంగా జరపబడుతున్న సమావేశం కాదనీ, దానిని కమ్యూనిస్టు వ్యతిరేక సమావేశం అనటానికికూడా వీలులేదనీ ఆయన అన్నారు. జనరల్ రోమ్యులో జూన్ నెల ప్రారంభంలో లేక సెప్టెంబరు తిరిగి వస్తాడు.

సమితి దూరప్రాచ్య ఆర్థిక కమిషన్: చైనా సభ్యత్వం

బాంకాక్, మే 7: ఐక్యరాజ్యసమితి ఆసియా దూరప్రాచ్య ఆర్థిక కమిషన్‌లో సభ్యత్వానికై కమ్యూనిస్టు చైనా పెట్టుకున్న దరఖాస్తుమీద మే 16 న చర్చ జరుగుతుంది. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించటానికి బ్రిటన్ సంసిద్ధతి చూపుతున్నప్పటికీ, వారు మాత్రం ఇంకా పెడముఖంగానే ఉన్నారు; ఇందుమూలంగా కమ్యూనిస్టు చైనా యెడ బ్రిటన్‌కు ఈ మధ్య విముఖతకల్గినట్లు సూచనలు కన్పిస్తున్నవి. రేపు ఆర్థిక కమిషన్ సమావేశంలో ఈ సంగతి స్పష్టంగా తేలిపోతుంది. కమ్యూనిస్టు చైనాకు కమిషన్‌లో సభ్యత్వం లభించేదీ లేనిదీ బ్రిటన్ వైఖరిమీదనే ముఖ్యంగా ఆధారపడి ఉంటుంది.

గరిష్ఠ ప్రమాణము వాయు ప్రసరణము
సాఫీగా తిరుగును
తక్కువ కరెంటు ఖర్చు
అందమైన ఆకారము



"నిర్దుష్టమై, అందమైన"
దిగా పేరొందిన ఫ్యాను
ఊషా
జే యింజనీరింగ్ వర్క్సు లిమిటెడ్,
పో. బ. ధకురియా, కలకత్తా.

ఏజంట్లు: అలయిడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్, 120 ఆర్మీనియన్ వీధి, మద్రాసు.



అమెరికాకు వచ్చిన ఇండోనీషియా ప్రధాన రాయబారి, డాక్టర్ అలీసాస్త్రోమిడ్ జోజోగారికి అమెరికాలోని ఇండియా లీగ్‌వారు విందుచేశారు. చిత్రంలో వున్నవారు: ఇండియాలీగ్ అధ్యక్షులు సర్దార్ జె. జె. సింగ్; భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్; సాస్త్రోమిడ్ జోజో దంపతులు; డచ్ రాయబారి వాన్ క్లాఫమ్.

'భారతపాకిస్థాన్ లచరిత్రలో నూతనాధ్యాయప్రారంభం'

టెలివిజన్ కార్యక్రమంలో రూజ్వెల్టు సతిప్రశ్నలకు లియాకతాలీ సమాధానం

న్యూయార్క్, మే 7: "భారత పాకిస్థాన్‌ల చరిత్రలో విషాద సంఘటనలతో నిండిన అధ్యాయం గడచిపోయింది. అన్యోన్య సహకారము, మైత్రి సంబంధాలతో కూడిన నూతనాధ్యాయం ప్రారంభమైంది" అని పాక్ ప్రధాని లియాఖతాలీఖాన్ యివాళ శ్రీమతి ఎలియనార్ రూజ్‌వెల్టు టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొంటూ చెప్పారు. ఈ టెలివిజన్‌లో లియాకతాలీ సతీసమేతంగా పాల్గొన్నారు.

లియాఖతాలీ దంపతులను, కోటాను కోట్ల అమెరికన్ ప్రజలు యీ టెలివిజన్ ద్వారా చూచి ఆయన చెప్పినది వినగలిగారు.

శ్రీమతి రూజ్‌వెల్టు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రపంచశాంతి సుస్థిరమగుట ఆసియాపైనా, ముఖ్యంగా భారత పాకిస్థాన్ల సత్సంబంధాలపైనా ఆధారపడి ఉన్నది" అని లియాఖత్ అన్నాడు.

"భారత పాకిస్థాన్ల సమస్యలను చర్చించుటకు, పండిట్ నెహ్రూతో నేనూ సమావేశమైనపుడు, మేమిరువురూ ఒకరిపై ఒకరము నేరములు మోపుకోలేదు. ప్రజాశ్రేయస్సునే ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని, ఉభయదేశాల సమస్యలను పరిష్కరించుకోవాలనే పట్టుదలతో మేమిరువురూ సమావేశమైనాము, అని పాకిస్థాన్ ప్రధాని తెలియజేశాడు.

ఈ టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా విదేశాంగశాఖా సహాయ కార్యదర్శి జార్జి మెఘే, "ఢిల్లీ ఒడంబడిక, రాజకీయ దక్షతతో చేసే పనులలో ఒకటని" వర్ణించాడు. ఈ ఒడంబడిక తనకు చాలా ఆనందం కల్గించిందని, యిటీవలి సంవత్సరాలలో యింత ఆనందాన్నెప్పుడూ అనుభవించలేదని రూజ్‌వెల్టు సతి అన్నది.

పాకిస్థాన్‌ను స్థాపించడానికి గల కారణాలను, స్థాపనానంతరం యెదురొక్కవలసి వచ్చిన యిబ్బందులను లియాఖతాలీ, రూజ్‌వెల్టు సతికి చెబుతూ, "యిప్పుడు ఢిల్లీ ఒడంబడిక కుదిరింది గనుక, గత విషాద సంఘటనల గురించి ప్రస్తావించబోను"అని అన్నాడు.

పాకిస్థాన్ ఆర్థికసాంఘిక రాజకీయ జీవితముతో పాకిస్థాన్ స్త్రీలు నిర్వహించిన పాత్రను గురించి చెబుతూ, పాకిస్థాన్ స్త్రీల హక్కులను విస్మరించడం జరుగ

(6 వ పేజీ చూడుడు)

ఇండియా పాకిస్థాను సైనికవ్యయాన్ని తగ్గించుకునే అవకాశంపై నెహ్రూతో లియాకతాలీ జరిపినచర్చ

న్యూయార్కులో పాక్ ప్రధాని ప్రకటన

న్యూయార్కు, మే 7: ఇండియా పాకిస్థాన్‌ల ప్రాదేశిక సుస్థిరత కామన్వెల్తు రాజ్యాలు హామీ యివ్వాలని యిదివరలో అడుగుటకు కారణం, ఎన్నడైనా పాకిస్థాన్‌పై ఇండియా దురాక్రమణ జరుపుకుందనేధ్యేయం తన్ను వేధించడమేనని లియాఖతాలీ ఖాన్ చెప్పాడు.

కామన్వెల్తు రాజ్యాలకు, యీ సూచన చేసినప్పుడు, ఫలానావైపునుండి మాపై దురాక్రమణ జరుగవచ్చునని నే నే మీ తెలుపలేదు అని లియాఖత్ అన్నాడు.

అఫ్ఘన్, పాకిస్థాన్‌ల సరిహద్దు అయిన 'మురాండ్ లైను'పై ఉల్లంఘన జరుగకుండా కామన్వెల్తు రాజ్యాలను మీరు హామీ అడుగలేదా అని జ్ఞాపకంచేయగా, అఫ్ఘనిస్థాన్ యీ సరిహద్దుపై దురాక్రమణకు తలపెట్టడం వట్టి అవివేకమైనపని ఏమైనా, యీ సరిహద్దు ఉల్లంఘన నెదుర్కొనడం కామన్వెల్తు రాజ్యాలపని. ఒకవేళ అఫ్ఘనిస్థాన్ మురాండ్ లైన్‌పై దాడిచేస్తే, ఆ దాడి నెదుర్కొనగల సామర్థ్యం పాకిస్థాన్ కున్నది.

ఇండియా పాకిస్థాన్‌ల ప్రాదేశిక సుస్థిరతకు కామన్వెల్తురాజ్యాలు హామీ ఇవ్వాలని అడగడంలో నా ఉద్దేశ్యం, అలాంటి హామీ లభిస్తే, ఉభయదేశాలు తమ సైనిక వ్యయాన్ని తగ్గించుకొని, జాతీయాభివృద్ధికి తమ సర్వశక్తులూ వినియోగించడానికి వీలవుతుందని, సైనికవ్యయంతగ్గింపు విషయం పండిట్ నెహ్రూతో మాట్లాడాను. కాని, కామన్వెల్తు రాజ్యాల హామీ విషయం ఆయనతో చర్చించలేదు. అని లియాఖత్ చెప్పాడు.

పాకిస్థాన్ రక్షణభారాన్ని అమెరికా వహిస్తే స్వంతసైన్యానికి స్వస్తిచెబుతామని వాషింగ్టన్‌లో నేను యేరోప్రశ్నకు జవాబు చెబుతూ మాటవరసగా అన్నాను, అని చెప్పాడు. 'పోనీ మీరు అలాంటి హామీ నివ్వకలసిందని అమెరికాను అడుగుతారా? అని ప్రశ్నించగా ఆ హామీ యివ్వడానికి అమెరికా సంసిద్ధంగా ఉన్నదా? అని ఎదురు ప్రశ్నించాడు.

కాను వచ్చినపని అమెరికాను అవగాహన చేసుకోవడానికిగాదని, పాకిస్థాన్‌ను అవగాహన చేసుకొనుటలో అమెరికా తోడ్పడడానికేనని లియాఖత్ అన్నాడు

బుందేలిఖాన్ మరణం

బీబీనగర్ కేసులో ముద్దాయి

సికంద్రాబాద్, మే 8: బీబీనగర్ కేసులో ముద్దాయి అయిన బుందేలీఖాన్ గత శనివారంనాడు హైద్రాబాద్ సెంట్రల్ జైలులో మరణించాడని రిపోర్టు చేయబడింది. కేసు విచారణకు ముందు యితడు జబ్బుపడ్డాడు. అందుచేత యితడు మిగిలినవారినుండి వేరుచేయబడినాడు.

హైద్రాబాద్ ప్రభుత్వంలో మేల్కోట్ బూర్గులరామకృష్ణరావు, వి.బి.రాజు వినాయక్ రావు గార్లకు స్థానం?

ఈ నెలాంతంలోగా ప్రకటనజరిగే సూచన

సికింద్రాబాద్, మే 8: హైద్రాబాద్ మంత్రివర్గ పునర్నిర్మాణం విషయం యీ నెలాంతంలోగా ప్రకటింపబడవచ్చునని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. నూతన మంత్రివర్గంలో మొత్తం 8 మంది మంత్రులుంటారు. వలసగురు కాంగ్రెస్ తర్ఫున, ముఖ్యమంత్రినికలుపుకొని ప్రభుత్వంతరఫున వలసగురు ఉంటారు. ప్రస్తుతమున్న మంత్రులలో రాజాధోండీరాజ్, విద్యామంత్రి, మైసూరునుండి వచ్చిన యిద్దరుమంత్రులు పదవులనుండి విరమిస్తారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ తరఫున ప్రభుత్వంలో చేరువారు డా॥ జి. ఎస్. మేల్కోట్, బూర్గుల రామకృష్ణరావు, వి. బి. రాజు, పండిట్ వినాయకరావు విద్యాలంకార్ గార్లనికూడ తెలుస్తున్నది.

సర్దార్ పటేల్‌తో వి. పి. మీనన్ చర్చ

బొంబాయి, మే 8: సంస్థాన మంత్రి వర్గపు కార్యదర్శి, వి. పి. మీనన్ ఈవేళ భారత ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్‌ను కలుసుకుని వారితో సంప్రతించారని తెలుస్తున్నది.

ఈవేళ మొరార్జీదేశాయ్ ప్రభృతులు కూడా సర్దార్‌పటేల్‌ను సందర్శించారు.



కేంద్ర మంత్రి పదవికి రాజాజీ అంగీకారం

విదేశాంగ శాఖపై అధ్యర్యం

['ఆంధ్ర పత్రిక'విలేఖరి]

న్యూఢిల్లీ మే 8: కేంద్రప్రభుత్వంలో మంత్రిపదవిని స్వీకరించడానికి మాజీగవర్నర్ జనరల్ రాజగోపాలాచారి గారు ఒప్పుకున్నారని తెలుస్తున్నది. వీరు విదేశాంగశాఖ పై అధ్యర్యం వహిస్తారు.

అమెరికాతో వ్యాపార ఒప్పందానికి పాకిస్థాన్ చర్చలు

లియాకతాలీ ప్రకటన

న్యూయార్కు, మే 8: అమెరికాతో మైత్రి, వ్యాపార, ఒడంబడికలను కుదుర్చుకొనుటకు రాయబారాలు ప్రారంభించేవిషయమై, పాకిస్థాన్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంతో సమాలోచిస్తున్నదని లియాఖతాలీఖాన్ వెల్లడించాడు.

ఈ ఒడంబడికవల, పాకిస్థాన్‌కు, అమెరికన్ వ్యాపారులకు, పారిశ్రామికులకు, పరస్పరం లాభించగలదని, పర్యవసానం సంతృప్తికరంగా ఉండగలదని లియాఖత్ అన్నాడు. 'పాకిస్థాన్, పాశ్చాత్య ప్రపంచం' అనే విషయంమీద విదేశాంగ విధాన సమితిలో ప్రసంగిస్తూ, ట్రూమన్ అధ్యక్షుని చతుర్థ సూత్ర కార్యక్రమం, ప్రైవేటు వ్యక్తుల పెట్టుబడితోడుగా యెప్పుడూ అమలుజరుగుతుందా అని పాకిస్థాన్ ఎదురుచూస్తున్నదని లియాఖత్ చెప్పాడు: ఈ కార్యక్రమం చాలా సామరస్యపేతమైనదని, ఈ కార్యక్రమంవల్ల అమెరికా సద్భావము, అంతర్జాతీయ దృక్పథము వర్ధిల్లి అయినదని, వెనుకబడివున్న దేశాల అభివృద్ధికి చాలా సహాయపడగలదని అన్నాడు.

కాశ్మీర్ వివాదం విషయం చెబుతూ, యీ వివాదం ప్రారంభమై రెండేండ్లు గడచినా, యింతవరకూ 'జనవాక్యం'తీసుకోకపోవడం తనకు చాలా అసంతృప్తికరముగా ఉన్నదని, ఓపెన్ డిక్షన్ మధ్యవర్తిత్వం ఫలితంగా 'జనవాక్యం' త్వరలో జరుగునని ఆశిస్తున్నామని లియాఖత్ అన్నాడు.

పాకిస్థాన్ విదేశాంగ విధానం గురించి చెబుతూ, ఆగ్నేయ ఆసియా మధ్య ప్రాచ్య రాజ్యాల వ్యవహారములో పాకిస్థాన్‌కు ఎక్కువ శ్రద్ధమాపుతున్నారని అన్నాడు.

గంటల పంచాంగం

వికృతి సం॥ వైశాఖ బ॥ అష్టమి
1950 మే 9 మంగళవారం
మం॥ అష్టమి ప 4.14 వరకు రా 2.46 తర్వాత
ఉ 5.54 ల 7.31 వరకు
బు॥ నవమి మే 10 బుధవారం
బు॥ నవమి రా 5.1 తర్వాత తె 4.31 వరకు
ప 10.29 ల 12.12 వరకు

ఆంధ్రపత్రిక
వికృతి సం॥ వైశాఖ బ॥ అష్టమి
మంగళవారం

ఐక్యరాజ్య సమితి

కమ్యూనిస్టు రాజ్యాలనుకాదని, రష్యా ప్రతికూల రాజ్యాలతో ఐక్యరాజ్యసమితి పునర్నిర్మాణ ప్రయత్నం ఫలించితే ప్రపంచ సంగ్రామానికి అంతకంటె దగ్గర మార్గము లేదు. అమెరికా మాజీ అధ్యక్షుడు హూవర్ చేసిన ఈ సూచనను అటు అమెరికా అధ్యక్షుడు ట్రూమాన్, ఇటు భారత ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ కూడా తిరస్కరించారంటే అందులో ఆశ్చర్యపడవలసిందే మీ లేదు.

కాని ఇంతవరకూ ఐక్యరాజ్య సమితి సాధించిన మహత్కార్యాలు ఏమీలేవు. ప్రతి విషయంలోనూ నానాజాతి సమితి అడుగు జాడల్లోనే ఐక్యరాజ్యసమితి నడుస్తున్నదనే విమర్శకు సమితి అసమర్థతే కారణము. ఇపుడు హూవర్ చేసిన సూచనను అగ్రరాజ్యములు అంగీకరింపకపోయినా రష్యా బహిష్కార విధానం మార్చుచెందక పోతే ఐక్యరాజ్యసమితి దాని కదే రష్యా ప్రతికూలరాజ్యముల సమితిగా ఏర్పడుతుంది.

ఈ ప్రమాదాన్ని నివారించడానికి సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ 'శాంతి యాత్ర'నుప్రారంభించాడు. తృతీయ సంగ్రామానికి విపుల సన్నాహాలు చేస్తున్నప్పటికీ అన్నిరాజ్యాలు, ముఖ్యంగా అమెరికా, రష్యాలు ఐక్యరాజ్య సమితి తన్ప ప్రపంచశాంతి సాధనకు తరణోపాయం లేదని అంగీకరించినవి.

హూవర్ సూచనను తిరస్కరిస్తూ కూడా అమెరికా అధ్యక్షుడు ఐక్యరాజ్యసమితిని దృఢతరము, శక్తివంతము చేయవలెనని హెచ్చరించెను. భారత ప్రధానమంత్రి హెచ్చరించినట్లు ఏకప్రపంచ వ్యవస్థ ఎంతదూరంగా ఉన్నప్పటికీ, ఆ ఏకప్రపంచాన్ని సాధించడానికి ఐక్యరాజ్య సమితి ఒక్కటే శరణ్యము.

ఐక్యరాజ్యసమితిని కాదని ఎట్టి ప్రయత్నము చేసినప్పటికిని ద్వితీయ ప్రపంచసంగ్రామానికు పూర్వము నానాజాతి సమితి ఉన్నస్థితికి ఐక్యరాజ్యసమితి దాక తప్పదు. ఆ నానాజాతి సమితిలో అమెరికా చేరకపోవుటవలన, రష్యా, జర్మనీ, ఇటలీలు కాలావసరమునుబట్టి చేరిపోవుటవలన ఆ సమితి నిరర్థకమైనది.

ఐక్యరాజ్యసమితిలో ఆదినుండి అగ్రరాజ్యాలన్ని చేరియుండుటవల్ల విఫలమవుతున్నదని అమెరికా, రష్యాల విధానములు హెచ్చరించుచున్నవి. ఐక్యరాజ్య సమితి వివిధరాజ్యాలమధ్య సామరస్యమును, సఖ్యతను సాధించడానికి బదులు అగ్రరాజ్యాల విభేదాలను, స్పర్థలను వృద్ధిచేయడానికే ఉపకరిస్తున్నది.

నేడు ఐక్యరాజ్యసమితి శక్తిహీనమై యున్నది. పునర్నిర్మాణమువలనగాక సమితిని పునరుజ్జీవింపజేయుటద్వారానే ప్రపంచ సమస్యలపరిష్కారానికి ఆసంస్థను సరియైన సాధనగ చేయవీలగును. అందులకే కృషి జరుగవలసియున్నది. భారత ప్రధానమంత్రి హెచ్చరించినట్లు సమితి హూవర్ సూచనలప్రకారము పునర్నిర్మాణమైన నేడు తటస్థముగ నున్న అనేక రాజ్యములు సమితినుండి నిష్క్రమింపవలసి వచ్చును. ఈ ప్రమాద నివారణ అగ్రరాజ్యముల దృక్పథము మారినగాని సాధ్యముగాదు. అట్టిమార్పు రాగలదను ఆశకు ఇంతవరకు ఎట్టి ఆధారములూ కన్పించుట లేదు.

భారత పార్లమెంటుకు హైద్రాబాద్ ప్రతినిధులు

అశోకమెహతా విమర్శ

హైద్రాబాద్, మే 7: ఇండియా పార్లమెంటుకు హైద్రాబాద్ తరపున నామినేటు చేయబడిన ప్రతినిధులను గురించి సోషలిస్టు నాయకుడు అశోక మెహతా వ్యాఖ్యానంచేస్తూ, యీప్రాంతి నిష్పాక్షిక ధనికవర్గాలకు అనుకూలంగా చేయబడిందన్నారు. ఈ నియామకంలో ముఖ్యంగా కానవచ్చేది అసమానత్వమన్నారు. నామినేటు చేయబడిన యీ ప్రతినిధులందరు ధనికవర్గానికి చెందినవారనీ, వారి అభిప్రాయాలు, వైఖరి, ప్రజా వాంఛలకే కాకుండా కాంగ్రెస్ ఆదర్శాలకు కూడ విరుద్ధమై నటువంటివన్నారు.

"అల్పసంఖ్యాకులను రక్షించి పాకిస్థాను ప్రతిష్ఠ కాపాడండి"

అన్వార్లకు తూర్పు బెంగాల్ గవర్నర్ ఉద్బోధ

ఢాకా, మే 7: "పాకిస్థానుకు కీర్తి ప్రదమనునిగమున మైనారిటీలను రక్షింపుడు. వ్యక్తుల క్షేమలాభములను, మిత్రుల క్షేమలాభములను విచారింపక సర్వదా దేశహితమును, ప్రజాహితమును ఆలోచింపుడు" అని తూ. పాకిస్థాన్ గవర్నరు మలిక్ ఫిరోజ్ ఖాన్‌నూన్ అన్వార్ల వినాశ సమయమున ఉపన్యసించుచు చెప్పిరి.

ప్రస్తుత సమయమున మైనారిటీలకు రక్షణయెసంగు సమస్యను రాష్ట్రి మెదుర్కొనుచుండెనని, చాలా జయప్రదముగా నెరుర్కొనుచుండెనని ఫిరోజ్ ఖాన్ గారు చెప్పెను ఈ సమస్యా పరిష్కార సందర్భమున అన్వార్ల క్రమశిక్షణా శాసనములయెడల విధేయత ప్రదర్శితము కావలసియున్నదనిరి. శాసనములను అమలుచేయుటలోను, సివిలియన్ అధిష్ఠానవర్గమువారు సర్వచించిన విధానమును అమలుచేయుటలోను అన్వార్లు ఒక్కసారిగా తమ విధి నిర్వర్తింపవలెనని ఉద్బోధించిరి.

నెహ్రూతో పాకిస్థాన్ సంపాదకుల గోష్ఠి

వివిధ సమస్యలపై సూచనలు

న్యూఢిల్లీ, మే 7: పత్రికా సంపాదకుల ప్రతినిధి యిచ్చటికివచ్చిన పాకిస్థాన్ పత్రికా సంపాదకులు నేడు ప్రధాని పండిత నెహ్రూగారిని సందర్శించి ఒక గంటసేపు యిష్టాగోష్ఠిగా సంభాషణలు జరిపిరి. ఉభయ దేశములయందలి సాంఘిక పరిస్థితి పై సంభాషణ జరిగెను. రాజధాని నగరమును సందర్శించుటవల్ల తమ కేర్పడిన భావములను వారు ప్రధానికి తెలిపిరని, నెహ్రూ-లియాకతాలీ ఒడంబడికను బాగా అమలుచేయుటకును, ఉభయ దేశములలో ప్రశాంతి వాతావరణ మేర్పరుచుటకు వారు సూచనలు గావించిరని తెలియుచున్నది. ఉభయ దేశములలో అపహృత స్త్రీలను విడిపించు సమస్యపైనను, దేవస్థానముల రక్షణసమస్యపైను సంభాషణ జరిగెనని తెలియుచున్నది. పాకిస్థాన్ ప్రతినిధులు చాలామంది నేటి సాయంకాలము రైలులో తమదేశమునకు వెళ్లుచున్నారు.

రష్యాతో పశ్చిమరాజ్యాల సంబంధాలు

లండన్‌లో జరుగనున్న అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్ విదేశాంగమంత్రుల సమావేశంలో చర్చ

బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగ మంత్రుల సభ లండనులో సమావేశమగుటకు సన్నాహములు జరుగుచున్నవి. బ్రిటిషు, అమెరికను, ఫ్రెంచి ప్రభుత్వ ఉద్యోగులు ప్రవీణులు కొందరు ముందుగా కలిసికొని సుమారొక 15 దినములు ప్రారంభి చర్చలు జరిపిన పిమ్మట ముఖ్యులైన మూడు రాజ్యాల మంత్రులు సమావేశమయ్యెదరు. ఈ సమావేశమొకటి జరుగవలెనను సంకల్పము చాలా విశేష పూరితమైనది. యెందువల్లనగా, ఆ సమావేశము నందు ప్రపంచ వ్యవహార సమస్య తప్ప అంతకు తక్కువదియగు చర్చింపబడదు.

ముందుగా సమావేశమయ్యెడి ప్రభుత్వోద్యోగవర్గములు యావత్తు వ్యవహార విషయమును సాంగోపాంగముగా పరిశీలించి విదేశాంగమంత్రులు ఏ ప్రధాన సమస్యలపై తమ దృష్టిని కేంద్రీకరించవలెనో నిర్ణయించెదరు. కొన్ని సమస్యలు స్వతస్సిద్ధంగా నే పెద్దసమస్యలగుటవల్ల అట్టివానిని తప్పక చర్చనీయాంశములుగా నిర్ణయించెదరు. అట్టివి మాత్రమే గాక, సద్యః అత్యంత క్లిష్టంగా నున్నట్టి లేదా మూడురాజ్యాల మధ్య విశేషాభిప్రాయ వ్యత్యాసమున్నట్టి అంశములను కొన్నింటినికూడా ముఖ్యచర్చనీయాంశములుగా నిర్ణయించెదరు. అంతేగాక, కొత్తగా సూచింపబడిన "సంకల్పములనుగూర్చి యోచించుటకు కొంతకాలవ్యవధి నొసంగవలెను. ప్రపంచ శాంతికి అట్లాంటిక్కు రాజ్యాల అధిష్ఠాన వర్గ మొకటి ఏర్పడవలెనని ఫ్రెంచిమంత్రి బిడాట్ గారు సూచించిరి

ప్రజాస్వామ్య భావములనుగూర్చి ప్రచారము చేయుటకై సమష్టి అంతర్జాతీయ ప్రచారోద్యమమును సాగించవలెనని ట్రూమాను సూచించెను. ఈ విధంగా సూచింపబడిన కొత్త సంకల్పభావములు కొన్నికలవు.

మహాసమస్య

ఈ విదేశాంగమంత్రుల సభలో అనేక విస్తృత విషయములకు సంబంధించిన సమస్యలు చర్చకు రావచ్చును. కాని, రెండు కక్షులవారికి గల పరస్పర వ్యవహార సంబంధములకు అనుబంధితము లైనవి. ఈ విదేశాంగ మంత్రులు జర్మనీవిషయమై చర్చించునప్పుడు వారు రష్యానుగూర్చి సంభాషించగలరు.

జపానుతో సంబంధించిన సంధిపత్రమును గూర్చి వారు చర్చించునప్పుడు, వారు రష్యనుగూర్చి ప్రస్తావించగలరు. అణుశక్తి అస్త్రములగూర్చి చర్చించునప్పుడు వారు రష్యా విషయమై మాట్లాడగలరు. కొరియా ఏకోదేశముగా రష్యాను సరించిన ప్రస్తావనలేకుండా వారు చర్చించగల అంశముండుట అసంభవము.

ఏమి చేసినప్పటికీ, ఎంతచెప్పినప్పటికీ, యీ ప్రచ్ఛన్న యుద్ధమే ప్రధానసమస్యగా నున్నది. దీనిని సమూలమొందించగల అవకాశమేదైన నున్నదా? అట్టి అవకాశము లేనట్లయితే, అసలు ప్రత్యక్ష యుద్ధ ప్రమాదమును రాకుండా తప్పించు నిమిత్తమై, యీ ప్రచ్ఛన్న యుద్ధంలోని వక్రగతర్యలకు మనము లొంగి లోబడుచుండుటకుగాను, మన మీ ప్రచ్ఛన్న యుద్ధము నెట్లు సాగించవలెను?

నిజసంబద్ధ పరిస్థితులను పరిశీలించుటలోగాని, ఆపరిస్థితుల ఫలిత పర్యవసానములను గూర్చి యోచించుటలోగాని, మనుష్యుడుగా రష్యాప్రభుత్వపు అంతర్గతసంకల్పోద్దేశము లెట్టివో సరిగా నిర్దేశించవలెను. ప్రస్తుతము, రష్యనులు చేయుచున్న ప్రచారములో రెండు విషయములను నిరంతరము నొక్కివక్కాణించుచున్నారు.

ఉభయ రాజకీయ తత్వములవారును కొంతమేరగా సమాన్యారోపాధులు గల్గినగాని (ఒకొక్కప్పుడు ప్రశాంత పరస్పర పోటీతో ప్రవర్తించుటకుగాని) అనత్యము అత్యంతము కలదు. ఇది నిజంగా రష్యా ప్రభుత్వము త్రికరణపద్ధతిగా కోరుచున్న కోరికయేనా? పశ్చిమ రాజ్యాలవారితో కలిసి రష్యను ప్రభుత్వము ఒక సమాధానమునకు రావలెనని మనస్ఫూర్తిగా వాంఛించుచున్నదా? ఈ ప్రచ్ఛన్నయుద్ధ విరమణ కావలెనని కోరుచున్నదా? బుద్ధిశాలురైన రాజ్యాంగవేత్తలు చేబట్టగల్గినట్టి చేబట్టునట్టి మంచి అవకాశమేదైన ఉన్నదా?

ఖండనలు

అట్టి అవకాశముంటే ఉండవచ్చునో అంతలేదు. ఈ ప్రచ్ఛన్న యుద్ధఘర్షణ రష్యాకున్ను పశ్చిమ రాజ్యాలకున్ను చాలా ఆందోళనకరమై వ్యయభరితమగుచున్నది. ఈ విషయమును రష్యాయున్ను పశ్చిమరాజ్యాలున్ను గ్రహించియున్నవి. కనుక లండనులో జరుగనున్న విదేశాంగ మంత్రులసభలో యీ విషయమును నిర్లక్ష్యముగా చూడజాలరు. మరదృష్టవశాత్తు, రష్యను ప్రచారము ఒక రీతిగాను, రష్యనుల ప్రత్యక్ష కార్యాచరణ తిద్విరుద్ధము గాను ఉంటున్నవి. రష్యనుల విదేశవ్యవహార తంత్రమంతియును, ఏకతీరనగడ్డకట్టినట్లుగా, మూర్ఖంగా, శవమె తిరట్లుగా ఉంటున్నది. ఇతర రాజ్యాలతో మైత్రి సంపాదించవలెననే కోరిక గలవారి తత్వం ఆ విధంగా ఉండనేరదు. రష్యను అర్థయించుకొని యున్న అనుబంధ రాజ్యాలు కయ్యమునకు కాలుదువ్వుటట్టి ధోరణి నెంతమాత్రము మానలేదు. బర్లిను నగరమునుండి పశ్చిమరాజ్యాల వారిని జళ్లగొట్టవలెను ప్రయత్నమొకటి సాగింపబడునననే జెవరింపు కన్పించుచున్నది.

అయితే, రష్యాదేశమందు అచటి ప్రజకుద్దేశింపబడిన ప్రచారము మరొక విధంగా సాగింపబడుచున్నది. పశ్చిమ రాజ్యాల యెడల ద్వేషమును పురిగొల్పుచు, పశ్చిమ రాజ్యాల సంస్థలయెడల ఏవగింపును కలిగించుచు "ప్రజాయత్త ప్రజారాజ్యము"లపై యీ పశ్చిమరాజ్యాల వారు శత్రువులని వర్ణించి చెప్పుచున్నది. "ప్రశాంత సహస్థావరోపాధి"అన్నిరాజ్యాలకు ఉండవలెనని ఒకవైపున రష్యాలోయచు ఆరీతిగ ప్రచారము చేయుట అసంబద్ధముగా నున్నది.

ఇంతకంటె ఎక్కువగా విషయభేదనగా ప్రచ్ఛన్న యుద్ధమును సాగించుటకై రష్యా తన సర్వశక్తులను వినియోగించుచున్నది. అందుకొరకై ప్రస్తుతము అవలంబించుచున్న పద్ధతి గెరిల్లా సమరతంత్రమైయున్నది. ఆ పద్ధతిని అగ్నేయాస్త్రియాలో మాత్రమే అవలంబించుటలేదు. ఫ్రాన్సులోను ఇటలీలోను గల కమ్యూనిస్టుపార్టీలు ఈ పద్ధతినే మార్పుచేసి అవలంబించుచున్నవి. నాభ్యమైన సందర్భములన్నింటి యందును దౌర్జన్యమునే అవలంబించి దౌర్జన్యమునే పురికొల్పవలెనని ఆ దేశాలలోని కమ్యూనిస్టుపార్టీవారి ఉత్తరువులై యున్నవి. ఫాసిజం తిరిగి తలయెత్తుచున్నయెడలను ఈ ఫాసిస్టులు దౌర్జన్యమూర్ధుల నవలంబించిన యెడలను, అట్టి ఫాసిస్టులతో దౌర్జన్య చర్యలయందు కలిసి పనిచేయుటకు కమ్యూనిస్టులు సిద్ధమగుచున్నారు. హిట్లరుకు పూర్వము జర్మనీలో యిటువంటి కుతంత్రములనే కమ్యూనిస్టులు సాగించుచుండిరి.

డబ్లియు. యన్. ఈవర్
(డెయిలీ హెరాల్డు రాజకీయ విలేఖరి)

యీ పశ్చిమరాజ్యాల వారు శత్రువులని వర్ణించి చెప్పుచున్నది. "ప్రశాంత సహస్థావరోపాధి"అన్నిరాజ్యాలకు ఉండవలెనని ఒకవైపున రష్యాలోయచు ఆరీతిగ ప్రచారము చేయుట అసంబద్ధముగా నున్నది.

ఇంతకంటె ఎక్కువగా విషయభేదనగా ప్రచ్ఛన్న యుద్ధమును సాగించుటకై రష్యా తన సర్వశక్తులను వినియోగించుచున్నది. అందుకొరకై ప్రస్తుతము అవలంబించుచున్న పద్ధతి గెరిల్లా సమరతంత్రమైయున్నది. ఆ పద్ధతిని అగ్నేయాస్త్రియాలో మాత్రమే అవలంబించుటలేదు. ఫ్రాన్సులోను ఇటలీలోను గల కమ్యూనిస్టుపార్టీలు ఈ పద్ధతినే మార్పుచేసి అవలంబించుచున్నవి. నాభ్యమైన సందర్భములన్నింటి యందును దౌర్జన్యమునే అవలంబించి దౌర్జన్యమునే పురికొల్పవలెనని ఆ దేశాలలోని కమ్యూనిస్టుపార్టీవారి ఉత్తరువులై యున్నవి. ఫాసిజం తిరిగి తలయెత్తుచున్నయెడలను ఈ ఫాసిస్టులు దౌర్జన్యమూర్ధుల నవలంబించిన యెడలను, అట్టి ఫాసిస్టులతో దౌర్జన్య చర్యలయందు కలిసి పనిచేయుటకు కమ్యూనిస్టులు సిద్ధమగుచున్నారు. హిట్లరుకు పూర్వము జర్మనీలో యిటువంటి కుతంత్రములనే కమ్యూనిస్టులు సాగించుచుండిరి.

లెనిను సిద్ధాంతము లకు వ్యతిరేకము

కాని, ప్రభుత్వాధికారమును వశపరచుకోవలెనని కోరెడి నిజమైన విప్లవోద్యమపక్షమును అనలంబించెడి పద్ధతి ఇదికాదు. ఇదియే ముఖ్యంగా గమనించవలసిన అంశము. లెనిను మహాశయుడు బోధించిన విప్లవతంత్రమాత్రములకిది ప్రత్యక్ష విరుద్ధంగా ఉన్నది. వారి ఉద్దేశముమూడుగా, పశ్చిమ రాజ్యాలకు చిక్కులు కల్పించవలెనియు, ఆ రాజ్యాలు ఆర్థికంగా తిరిగి కోలుకొనకుండా ఆటంకపరచవలెననియు ఆ రాజ్యాలలోని స్వదేశ సైనికబలములను పునర్నిర్మాణము చేసికొనుటకు వీలులేకుండా అడ్డగించవలెననియు సంకల్పించినట్లున్నది. కమ్యూనిస్టు సిద్ధాంతముల వ్యాపనముతో వారికి సంబంధము లేనట్లున్నది. కార్మికజనక్షేమాభివృద్ధి విషయమై వారికి అంతకన్నా శ్రద్ధలేనట్లున్నది. రష్యనులు సాగించెడి ఘర్షణ చూడగా రష్యనులు తమ శత్రురాజ్యాలుగా వేనిని భావించుచున్నారో, అట్టి రాజ్యాల ప్రభుత్వములను దుర్బలమొనర్చుటకారకే యీ ప్రతికక్ష ప్రతిఘటన పద్ధతి నవలంబించుచున్నారు.

అన్ని రాజ్యాలున్ను ప్రశాంతి సహస్థావరోపాధికలవై యుండవలెననియు ప్రపంచములో శాంతి నెలకొనవలెననియు రష్యా ప్రచారము చేయుచున్నదేగాని, అది ఆత్మపదేశగా కలిగిన సంకల్పంగాని సంకల్ప ప్రకటనగాని కాదు. అది కేవలము చిత్త మనము మాత్రమే. దుర్భావనలను కల్పించి, అభిప్రాయములను కలవరపరచి, పదువదేశములను భిన్నపక్షములుగా చీలదీయుటకును ఉద్దేశింపబడినది.

ఇక అసలు వ్యవహారసమస్యా సారాంశము ఒక్కటే కలదు. పశ్చిమ రాజ్యాల ప్రజలును, ప. రాజ్యాల ప్రభుత్వములును యీప్రచ్ఛన్న యుద్ధము ముగిసి నట్లయితే సంతోషింతురు. అయితే యీప్రచ్ఛన్న యుద్ధమును ఇక సాగించకుండా రష్యా విరమించినయెడలనే అది ముగియ కలదు. కాని, అట్టి మాటన రష్యావిషయములో కించిత్తయినను కన్పించుటలేదు. ఈప్రచ్ఛన్నయుద్ధమును యథాపూర్వకంగానే పట్టుదలగా నిస్సంకోచముగా రష్యా సాగించుచునే యున్నది.

మొన్నటిరోజున అమెరికా విదేశాంగ కార్యదర్శియగు డీన్ అచిసన్ ఒక్క మాట పలికిగించినట్లుగా అన్నాడు. ఒక్క విషయం పూర్తిగా అంతరించాలి. అది అంతరిస్తేనే తప్ప ఒడంబడికగాని, ఒడంబడిక ప్రయత్నంగాని అసంభవం. అదేదనగా, వ్యక్తిత్వం పోవాలి. వ్యక్తిత్వం అంటే సైనికబలంతో దండెత్తుటమే గాక ప్రతికూల ప్రచారయుద్ధమున్ను, స్వతంత్ర రాజ్యాలను అంతర్గతంగా రహస్య విధ్వంసము చేయుట కూడా వ్యక్తిత్వమునుసరించుట యగును".

డా॥ హార్డికర్‌కు బొంబైలో సత్కారము

జయంతి సంచిక, 61 వేల రూపాయలు సమర్పణ

బొంబాయి, మే 7: హిందూస్థాన్ సేవాదళ సంస్థాపనాచార్యులగు డా॥ హార్డికర్ షష్టిపూర్తి మహోత్సవము నేడిచ్చట అత్యంత వైభవముగా జరిగెను. ఈ సందర్భమున మేయర్ ఎస్. కె. పాటిల్ అధ్యక్షతను మహాసభ జరిగెను. ఈ సభలో ఉపన్యసించినవారు హార్డికర్ దేశసేవను పేనోళ్ళ కొనియాడిరి. ఆంగ్లములోను, కన్నడములోను ఆయనకు ఒక స్మారక సంచికను, 61 వేలరూపాయలను సమర్పించిరి. స్మారకసంచికలో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ప్రధాని పండిత నెహ్రూ, శ్రీ సి. రాజగోపాలాచారి, డా॥ హార్డికర్ ప్రియమిత్రులు పంపిన సందేశములు, అనేక వ్యాసములు కలవు.

శ్రీ పాటిల్‌గారు డా॥ హార్డికరును అభినందించుచు భారతదేశమునకును, యువకులను క్రమశిక్షణకలవారినిగా చేసినకీర్తి డా॥ హార్డికరుకు దక్కవని, ఆయనవలె శిక్షణ గరపినవారు మరియొకరులేరని, సుశిక్షితము, సుసంఘటితము అగు ఐచ్ఛిక దళము స్వాతంత్ర్య సంపాదనకు విశేషముగా తోడ్పడెనని చెప్పిరి. డా॥ హార్డికర్ సేవదేశమునకు యింకను లభ్యమగుచున్నదని, ఆయన సేవను దేశము వినియోగించుకొనవచ్చునని శ్రీ పాటిల్‌గారు చెప్పుచు దేశమును బలీయమైనదిగా చేయుటకు సుశిక్షితము, సుసంఘటితము అగు వాలంటీర్ సంస్థ యెంత అవసరమో వివరించి చెప్పిరి.

డా॥ హార్డికర్ సమాధానము

డా॥ హార్డికర్ సమాధాన మొసంగుచు తనకు సమర్పింపబడిన ద్రవ్యము యావత్తు ప్రజాహిత సంస్థల కొసంగబడునని, ఈ మొత్తములో కొంతభాగమును నేవనల్ కెడెట్ కోర్టులో ఈ తమువకు కెడెట్‌కు ప్రతిసంవత్సరము జవహర్లాల్ పేర ఒక బహుమానమిచ్చుటకుగాను సర్వసేనాపతి మేజర్ కరియప్పకు యిచ్చు విషయమును తాను ఆలోచించుచుండెనని, వాలంటీరు సంస్థ సేర్పరుచుటలో పండితనెహ్రూగారొసంగిన ప్రోత్సాహమునకు, ధనసహాయమునకు డా॥ హార్డికర్ కృతజ్ఞుడనని, దేశపి కాంగ్రెస్ సేవాదళమునకు యిచ్చుటకంటె యెక్కువ ప్రోత్సాహము లభింపవలసియున్నదనిరి. ప్రభుత్వము వారేర్పరచిన సంకటకాలె ఐచ్ఛికసంస్థ దేశమునకు యెక్కువ ప్రయోజన కరమనిరి. స్వార్థరహిత సేవచేయ కంకణము కట్టుకొన్న వాలంటీర్ సంస్థను మనము స్థాపింపవలెననిరి. భారతీజాతి శీలసంపత్తిని పెంపొందించుట ప్రస్తుతము అత్యావసరమనిరి.

కాలక్షేపం

ఈ మధ్య పత్రికల్లో ఒక వార్త పడింది. అది నల్లబజారు పెళ్ళికొడుకుల గురించింది. ఆ వార్తను మీ ఉపయోగం కోసం వున్నదాన్ని, వున్నట్లుగా ఇక్కడ ఉటంకిస్తాను. "గుజరాత్ నల్లబజార్లలో పెళ్ళికుమార్ల ధర నానాటికి పెరిగిపోతున్నది. దీనికి కారణం పెళ్ళికూతుళ్ళు ఎక్కువదరు, పెళ్ళికుమారుళ్ళు తక్కువ కావడమేనని చెప్పవలసివుంది. ఈ కారణంగా చిన్న చిన్న పనులుంబాలలో ఆడపిల్లలకు పెళ్ళిళ్లుకావడం కష్టంగావుంది."

* * *

అయితే ఈ విలేఖరి నల్లబజారులో పెళ్ళికొడుకుల ధర యెక్కువైంది అని వ్రాయడంలో ఏమి అర్థం పెట్టుకు వ్రాశాడో మాత్రం అర్థం కావడంలేదు. ఎందుచేతనంటే, నల్లబజారు అంటూ రచ్చప్పుడు ఏర్పడుతుంది? కంట్రోళ్లు వున్నప్పుడు. ఈ పెళ్ళికుమారుళ్ల ధర విషయంలో కంట్రోలు అంటూ ఏ ప్రభుత్వమన్నా పెట్టిందా అంటే అది యెక్కడా జరగలేదు. మనది సెక్యులర్ రాజ్యం కాబట్టి కేంద్రప్రభుత్వంకానీ, రాష్ట్ర ప్రభుత్వాలుగాని, ఈ పెళ్ళిళ్ల జోలికి పోయేందుకు వీలులేదు. హిందూ కోడుబిల్లు అంటూ మహాక్రాంతి సృష్టి, డా॥ అంబేద్కర్ పేరుమీదుగా ఏర్పడుతున్నా, అందులో ఈ పెళ్ళికుమార్ల ధరల విషయమైన ప్రస్తావే లేనేలేదు. అందులోవున్నదంతా పెళ్ళిళ్లు అయిన తరువాతి సంగతే. అందువల్ల ఈ వార్తను సేకరించిన ఆ విలేఖరికి ఈ ధరలు పెరిగిన పెళ్ళి కుమారులను ఏమనాలో తెలియక బ్లాక్‌మార్కెట్టు పెళ్ళికుమారులు అని వున్నారని తేలిపోతున్నది. .

* * *

ఇక ఈ పెళ్ళికుమారులు ఏరకం పెళ్ళికుమారుల క్రిందకు వస్తారన్న ప్రశ్నేవుంది. ఆ వార్తను మరికొంచం ముందుకుపోయి పరికిస్తే పెళ్ళికుమారుల సంఖ్య తక్కువగా వున్నందువల్లనే ఈ ధరలు ఇట్లా పెరగడానికి కారణంగా కన్పిస్తున్నది అని ఆ విలేఖరే వ్రాశాడు. అంటే, పెళ్ళికుమార్లైన తండ్రులు, పెళ్ళికుమారుళ్ళకోసం పోటీపడటంవల్ల ఈ ధరలు పరిగాయని ఇందువల్ల చెప్పకముందే తెలిసి పోతున్నది. ఆ కారణంగా పీరిని అంటే ఈ పెళ్లికొడుకులను పోటీ మార్కెట్టు పెళ్లికొడుకులు అని అనవలసి వుండిగాని, బ్లాక్‌మార్కెట్ పెళ్లికొడుకులు అని అనడానికి వీలులేదు. అదికాక ఇండియాలో పెట్టుబడిదార్ల ప్రాబల్యం ఎక్కువౌతున్నది. గనుక, మార్కెట్టులో పోటీయే బాగా కన్పిస్తున్నది గనుక, ఈ రకం పెళ్లికొడుకులు పోటీ మార్కెట్టు పెళ్లికొడుకులు అనడమే సహజంగా గూడా వుంటుంది. అట్లా అంటే, జానసూపర్టు మిల్లు బ్రతికివుంటే, ఎంతో సంతోషించిగూడా వుండేవాడు, పెళ్లిళ్లలో గూడా స్వేచ్ఛా వ్యాపారం అంటూ ఏర్పడ్డదనుకు.

* * *

పోతే, ఈ పోటీ మార్కెట్టు పెళ్లికొడుకులు ఒక గుజరాత్ మార్కెట్టుకే నియమితమై వున్నారని అనుకుంటే, మనం పొరపడిన వాళ్లమే అవుతున్నాము. వారు దేశంఅంతటా వ్యాపించివున్నారు. తెలుగుదేశంలో వారి విషయమై చెప్పనే అక్కరలేదు. కొంచెం పచ్చగావున్న ఏసులువారిని ఉదాహరణకు తీసుకున్నా, ఈ పెళ్లికుమార్లధరలు వారిలో ఎట్లావున్నది తెలుసుకోవడం పెద్దగష్టమేమీ కాదు. ఒకఎకరంవుండి, స్కూలు ఫైనలువారా చదివిన వాడికి ఒకరేటు, రెండు ఎకరాలువుండి, ఏదో కొద్దిగా చదువువున్నవాడికి ఇంకో రేటు, లా ప్రకారంగా మార్కెట్టులో వారిధర పెరిగిపోతూవుంటుంది. ఇందులో కొంచెం పోటీ అంటూ తగిలిందా, అది వేలంపాట క్రిందకు దిగినచోట్లుగూడా వుండేవుంటాయి ఇక ఆ పెళ్లికుమారుడు ఇంటరు పరీక్ష ఇచ్చి, ఏ ఎం. బి. బి. ఎస్. కో, ఇంజనీరు పరీక్షలో పోదలచుకున్నాడా ఈ ధర అంతకుమీదకు పోయిందన్న మాటే ఇంతకీ ఇందులోవచ్చిన విచిత్రమేమిటంటే, అసలు పెండ్లికుమారుని కనీసపు ధర ఇంత అని ఒక నిర్ణయం జరక్కపోవడంవల్ల, ఏ పరసెంటేజీలో ఈ ధరలు పెరుగుతున్నాయో మనం నిర్ణయించలేక పోతున్నాం. అందువల్ల పెండ్లికుమారుని కనీసపు ధరను నిర్ణయించడానికి, ఒక కమిటీని నియమించడం అవసరంగా కనిపిస్తున్నది. కాని ప్రభుత్వానికి, ఈ పెళ్ళిళ్ళ విషయం పట్టకపోవడంచేత, ఈ కమిటీల ప్రమేయం ఎప్పుడువస్తుందో చెప్పలేము. అయినా ఎప్పుడో ఒకప్పుడు ప్రభుత్వం మద్యపాననిషేధంవల్ల ఆదాయంలోవచ్చిన లోటును భర్తీచెయ్యడానికో, జమీందార్లకు పరిహారం ఇవ్వడంకోసం ధరలాన్ని నేకరించడంకోసమో, పెళ్ళికుమార్ళ ధరమీద పన్ను వేసేవుద్దేశం కల్గి అయినా ఈ విషయాన్ని ఎత్తుకుతీరవలసి వుంటుంది. మరణశుంకాలు విధించే ఆలోచన పెట్టుకున్న ప్రభుత్వానికి పెళ్ళి సుంకాల ఆలోచన కట్టనిది ఎవరంటారు?

* * *

కొంతమంది, ఈ పెళ్ళిళ్ల సంగతి బాగా తెలియనివారు ఈ ధరలు నిజంగా ఈ ధరలు ఇట్లా పెరిగిపోతున్నాయా అని అనుమానం పడటంగూడా కన్పిస్తుంది. కాని, ఈ గొడవలో పడి కొట్టుకుంటున్నవాళ్లు చెప్పే విషయాలు వింటే, వారి అనుమానం శాస్తా తీరిపోతుంది. ఒక పెళ్లికి ఎదిగినపిల్ల ఇంట్లో వుండి, ఆ పెళ్లు వయసు కావాలని వెదకడానికి తండ్రి అన్నవాడు బయలుదేరి తిరగడం మొదలుపెట్టాడా. అదో పెద్ద అడ్వంచరు అంటే నమ్మండి. 'మీ పిల్ల బాగా వుంటుందా? ఏం నగలున్నాయి? చూపండి, నాదగ్గరకేమీ ఏమి వున్నా పాడుకుందా? మా పిల్లకు అన్నీ చెప్పిందాం?' ఈ విధంగా క్రొసుపరీక్ష ప్రారంభ మౌతుంది. దాన్ని ఎట్లాగో ఆ తండ్రి తట్టుకుంటాడు. ఆ తరువాత ప్రశ్నే ప్రశ్నగా వుండదు. "బేరంకాని బేరంగా వుంటుంది." ఇరుగో! చూసారా? మా వాడికి ఈ సమ్య ఏ సంబంధం వచ్చింది. వారు కూడ్వాణ్ణి అమెరికాకు చదువుకు పంపిస్తామన్నారు. మా అబ్బాయికి చదువు పిచ్చలెండి? అని ఒక మధురహాసం చేస్తారు. అదివాళ్లు అందుకొని. "అత్తమ, ఆడపిల్లకు పెయ్యి నూరు పదహారుల్లోపున్న వయస్సు నడుపు యమన్నాడు" అని అందుకుంటారు. దానితో ఆ తండ్రి ఉక్కిరి బిక్కిరై పోయి, కన్లు ఆప్పగించి వూరుకుంటాడు. బస్తీలలో ఈ నడుపులోల, కట్నాలసోల ఎక్కువగా వుంటే; పల్లెటూళ్లకు పోయి చూద్దామనుకొని, అటు వైపు యాత్ర ప్రారంభిస్తాడు. 'ఆ! మీ పిల్ల నడుపుందీ! వంట ఏమన్నా చేతివునా? చెడుపు నీట్లు మెంయ్యాలి; బట్టలు పులికాలి; పేడపయ్యాలి; ఇన్ని నీచేస్తుందా? నడుపున్న

రేపల్లెతాలూకా గ్రామంపై దాడికి కమ్యూనిస్టుల విఫలప్రయత్నం

పోలీసుకాల్పులకుగురియై అనేకఅకృత్యాలకు కారకుడైన దాసరి సుబ్బయ్య మరణం

తెనాలి, మే 6: రేపల్లె తాలూకా ఇనుకపల్లి గ్రామంపైని 8 మంది కమ్యూనిస్టులు దాడిగావించుటకు ఆలోచించుచున్నారని ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. వరదరాజు గారికి తెలిసినమీదట వారు వెంటనే రిజర్వుదళంతో అచటికివెళ్ళి దాటున మాటేయుండగా, తాటితోపులో దాగియున్న కమ్యూనిస్టులలో దాసరి సుబ్బయ్య అనే ప్రముఖ కమ్యూనిస్టు పాడుగాటి బరిశెను తీసికొని పర్కిలు ఇన్‌స్పెక్టరుగారికి సమాచారము తెలిపినాడనే క్రోధముతో వెంకటప్పయ్యపై విపరీతంగా వెంకటప్పయ్యకు కొద్దిపాటి దెబ్బ తగిలినదని తెలియుచున్నది. పొంచియున్న పర్కిలు ఇన్‌స్పెక్టరు ఎ. వరదరాజుగారు సదరు దాసరి సుబ్బయ్యపై గురిపెట్టి మూడు గుండ్లు కాల్పగా వెంటనే దాసరి సుబ్బయ్య మరణించెను. మిగతా కమ్యూనిస్టులు పరారి అయిరి. తాటితోపులో వెతికగా బల్లెములు, బరిశెలు, ఒకబాకాటి కత్తి కమ్యూనిస్టు పార్టీకిచెందిన సారస్వతం, పార్టీ సర్క్యులరులుగల సంచి పోలీసువారికి దొరికినవి. చనిపోయిన దాసరి సుబ్బయ్య రేపల్లె తాలూకాలో అనేకచోట్ల గడ్డివాములు, గృహములు తగులబెట్టినట్లునూ, రేపల్లె తాలూకా పోలీసు స్టేషన్‌లో వీనిపై యాడు కేసులు దాఖలుకాబడియున్నవని ఆ సందర్భంలో సదరు దాసరి సుబ్బయ్య పరారీలోనున్నాడని తెలిసినది. యీ సమాచారము తెలియటతో డప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కల్యాణరావు, డిప్యూటి సూపరింటెండెంటు వి. బి. వేణుగోపాల్, డిప్యూటి కలెక్టరు శ్రీ జి. రామమూర్తిపంతులుగార్లు సదరు ప్రదేశమునకు వెళ్లి విచారణ గావించిరి. పారిపోయిన కమ్యూనిస్టుల కొరకు వెదికట ప్రారంభించిరి.

చేబ్రోలులో కమ్యూనిస్టులకై సోదాలు

తెనాలినుండి డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ వి. బి. వేణుగోపాలుగారు మొన్నటిరాత్రి బయలుదేరి ఈ తాలూకా చేబ్రోలు గ్రామంలో కమ్యూనిస్టులున్నారని తెలిసి స్థానిక సబిన్‌స్పెక్టరు శ్రీ ప్రసాదరావుగారి సహాయంతో సూర్యదేవర వెంకటకృష్ణయ్య, వాళిరెడ్డి కోటయ్యగార్ల గృహములను శోధించిరి.

అమృతలూరు కమ్యూనిస్టు అరెస్టు

యీ తాలూకా అమృతలూరు కమ్యూనిస్టు కొత్తపల్లి నరసయ్య అను ఆతను ఆ రాత్రి 1 గంట సమయమున పరారిలోనున్న కమ్యూనిస్టులకు పక రహస్య కరమగు ఉత్తరము రు 400-0-0 ల రొక్కము తీసికొని నైజాముమండి పల్లెకోనకు వెళ్లుచుండగా తెనాలికి సమీపంలో డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ వి. బి. వేణుగోపాలు, సర్కిలు ఇన్‌స్పెక్టరు వీరాస్వామి నాయుడుగార్లు వానిని కనిపెట్టి అరెస్టు గావించిరి. విచారణ జరుగుచున్నది.

తెనాలి తాలూకాలో పారరక్షక దళాలు

తెనాలి తాలూకా కలవరం, గంచర్లపాలెం వగైరా గ్రామాలలో తెనాలి తాలూకా సర్కిలు ఇనస్పెక్టరు యస్. బి. వరదరాజులు, సబిన్‌స్పెక్టరు పి. శేషయ్యగార్లువల్లి పౌరులను ప్రోత్సహించి పారరక్షకదళాల నేర్పరచిరి.

కంచర్లపాలెం కమ్యూనిస్టులపై కేసులు

తెనాలి, మే 6: ఈ తాలూకా కంచర్లపాలెం కమ్యూనిస్టులు, చుక్కపల్లి నర్సయ్య 2 చుక్కపల్లి రామయ్యగార్లపై 17. (1) క్రిమినల్‌లా అమెండు మెంటు యాక్టుప్రకారం తెనాలి అడిషనల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు కే. కోటేశ్వరరావు గారి వద్ద కేసు దాఖలు చేసిరి. విచారణ జరుగుచున్నది.

ఇద్దరు కమ్యూనిస్టులఅరెస్టు

ఏలూరు, మే 6: స్థానిక పోలీసు సబిన్‌స్పెక్టరు యం. హిస్సామద్దీన్ తాడిపల్లిగూడెం తాలూకా దండగర్ర గ్రామంలో గత నెల కమ్యూనిస్టులచే గరగ శివరాజుగారు హత్య చేయబడిన సందర్భంలో, పోలీసులకు దొరకక తప్పించుకొని జరుగుచున్న నరసింహాచార్యులు, కృష్ణమాచార్యులు అనువారి నిద్దరను అరెస్టుచేశారు.

(స్వ. వి.)

వేటపాలెం ప్రాంతంలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం

వేటపాలెం, మే 5: "వేటపాలెం సెంటరులోకమ్యూనిస్టులు, తదభిమానులపై తీవ్రమైన చర్యలు తీసుకొనబడుచున్నవి. ఈ సందర్భములో వేటపాలెం పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు బి. పి. ఆనందరావు గారు తీవ్రముగా కృషిచేస్తున్నారు. వారికి ప్రజలు సంపూర్ణమైన సహకారమును యిచ్చుచున్నారు. వేటపాలెం, పందిళ్ళపల్లి, స్థానిక కాంగ్రెసు సంఘాల వారు యితర కాంగ్రెసు పెద్దలు అడుసుమిల్లి శ్రీనివాస రావుగారు, పభనం రామసుబ్బారావుగారు, సజ్జా పిచ్చయ్యగారు సున్నా పున్నయ్య వగైరాలు ప్రజలలో కాంగ్రెసు ప్రచారాన్ని విరివిగాచేస్తూ గ్రామ రక్షణదళాలు, రాత్రిళ్లు గ్రామములలో పహరా తిరుగుచున్నారు. యిందువల్ల కమ్యూనిస్టు అభిమానులు చాలామంది మనస్సు మార్చుకొని యిక పై కమ్యూనిస్టులతో యెట్టి సంబంధము లేకుండయుండి, కాంగ్రెసు ఆశయమైన ప్రజాస్వామికము యెడ సంపూర్ణమైన విశ్వాసము కలిగియుండెదమని, కమ్యూనిస్టులను పట్టియిచ్చుటలో పూర్తిగ తోడ్పడెదమని పోలీసువారికి ప్రమాణ పూర్వకముగా యిచ్చియున్నారు" అని గుంటూరుజిల్లా పారిశ్రామిక కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి సజ్జా పిచ్చయ్యగారు తెల్పుచున్నారు.

పోలీసు కాన్స్టేబిల్ అరెస్టు

ఏలూరు, మే 6: ఏలూరు పోలీసు సబిన్‌స్పెక్టర్ ఎం. హిస్సామద్దీన్ గారు, నిన్న పి. సైమన్ అను పోలీసు కాన్స్టేబిలును అరెస్టుచేసి అతని వద్దనుండి, కొంతి చోరీ ఆస్తిని వశపర్చుకొనిరి. దర్యాప్తు సాగుచున్నది.

మదరాసు విశ్వవిద్యాలయం పశువైద్యపరీక్షాఫలితాలు

ఏప్రిలులో జరిగిన మదరాసు విశ్వవిద్యాలయం పశువైద్యపరీక్షయం దుత్తీర్ణులయినవారు :—

బి. వి. ఎస్ సి. ప్రారంభం

2-వ తరగతి: 8 5 7 8 12 17 18 20 నుండి 22 29 33 34 37 38 41 42 46 48 50 నుండి 53 55 59 61 62 67 నుండి 69 72 77 78 80 82 83.

బి. వి. ఎస్‌సి. ఇంటరు 1-వ భాగం

1-వ తరగతి: 192.

2-వ తరగతి: 85 92 98 100 102 105 108 110 121 122 126 128 135 140 142 147 149 150 155 157 159 161 162 164 నుండి 168 170 171 175 నుండి 179 181 182 185 188 189 191 193.

2-వ భాగం

2-వ తరగతి: 196 నుండి 199 202 నుండి 206 210 211 213 216 218 నుండి 220 222 నుండి 225 230 నుండి 233 235 238 242 244 246 248 253 254 257 259 264 266 నుండి 269 అండ్ 273.

బి. వి. ఎస్‌సి ఆఖరు

2-వ తరగతి: 274 275 275-ఎ 276 277-ఎ 278 280 నుండి 283 288 290 294 296 299 నుండి 303 అండ్ 305.

హనుమకొండ, మే 8: స్థానిక సంఘానికి చెందిన 16 మంది కార్మికులను కమ్యూనిస్టులనే అనుమానంతో పోలీసు సబిన్‌స్పెక్టరు చంద్రమౌళీశ్వరరావు అరెస్టుచేశారు.

అజంజాహి మిల్లు కార్మికులు 7 గురిని కమ్యూనిస్టులనే అనుమానంపై పోలీసులు అరెస్టు చేశారు.

భారత పాకిస్థాన్ పత్రికాసంపాదకుల సంయుక్త సమావేశం—స్థాయీసంఘ సమావేశంలో పాకిస్థాన్ అంతరంగిక శాఖామంత్రి ఖ్వాజా షహబుద్దీన్ ప్రసంగించుచున్నారు.



అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ నూతన మంత్రివర్గ సభ్యులచేత దేశభక్తి ప్రమాణాలు చేయించుచున్నారు. ప్రధాని నెహ్రూ ప్రమాణపత్రం చదువుతున్న దృశ్యం.

ఢిల్లీకివచ్చిన పాకిస్థాన్ పత్రికా సంపాదకులకు, భారతవిదేశాంగ కార్యదర్శి మీనన్ గారు మొన్నటి రవ తేదీన విందుచేశారు. ఆ విందుకు పాకిస్థాన్ హైకమిషనర్ మహమ్మద్ ఇస్మయిల్, భారత సర్వసేనాని కరియప్ప మొదలైన ప్రముఖులంతా హాజరైనారు.

"ఢిల్లీ ఒడంబడిక బాగా అమలు జరుగుతున్నది"

పాకిస్థాన్ ప్రధానిలియాకతాలీప్రకటన

న్యూయార్కు, మే 7: అల్పసంఖ్యాకుల రక్షణ విషయమై భారత పాకిస్థాన్ ప్రభుత్వాలు ఇటీవల కుదుర్చుకొన్న ఒడంబడిక సంతృప్తికరంగా అమలుజరుగుతున్నట్లు పాకిస్థాన్‌నుండి వర్తమానం వచ్చిందని ప్రధాని లియాఖతాలీఖాన్ నిన్న వాషింగ్టన్‌నుంచి న్యూయార్కుకు బయలుదేరే ముందు వెల్లడించాడు.

ఈ ఒడంబడికవల, అల్పసంఖ్యాకులలో తిరిగి ధైర్యం యేర్పడింది. తాజాగా వచ్చిన సమాచారంబట్టి, రోజు 8 వేలమంది హిందువులు భారతదేశం నుండి తూర్పు పాకిస్థాన్‌కు వస్తున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల కల్లోలాల సమయం వీరంతా భారతదేశానికి వలసవెళ్ళినవారే" అని లియాఖత్ చెప్పాడు.

ఢిల్లీ ఒడంబడిక చాలా సంతృప్తికరంగా వున్నదని అన్నాడు

ప్రధాని లియాఖత్ అలీఖాన్ చికాగో విశ్వవిద్యాలయం తాలూకు కౌండ్ టేబిల్ బ్రాడ్‌కాస్ట్ కార్యక్రమంలో "పాకిస్థాన్ సమస్యలను" గురించి ప్రసంగించాడు. ఈ కార్యక్రమంలో చికాగో 'డెయిలీ న్యూస్' దూరప్రాచ్య వ్యవహారాల విలేఖరి, ఫిలిప్‌టాల్బట్, పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో ఆగ్నేయ ఆసియా విషయాల డిపార్ట్‌మెంటు అధ్యక్షుడు నార్మన్ బ్రౌన్, పాల్గొన్నారు. నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ యీ కార్యక్రమాన్ని ప్రసారం చేసింది.

టాల్బట్ అన్నట్లు, ఢిల్లీ ఒడంబడిక కడురకపూర్వం భారత పాకిస్థాన్ల సంబంధాలు విషమంగా పరిణమించినమాట నిజమేనని లియాఖత్ చెప్పాడు.

"పండిట్ నెహ్రూ చెప్పినట్లు మేమొక మహా అఖాతపుటంచున నిలవబడి ఉన్నంతగా మాయిరుదేశాల సంబంధాలు విషమించాయి. ఇది ఒక రాజకీయ సమస్యే గాదు; మానవజాతికి సంబంధించిన సమస్య గూడానని తలంచి, వెంటనే నెహ్రూతో సంప్రదించుటకు ఢిల్లీ వెళ్లాను.

"భారత పాకిస్థాన్ల సత్సంబంధాలపైనే, ప్రపంచ శాంతి ఆధారపడి ఉన్నదని గ్రహించాను. సంప్రదింపుల సందర్భంలో పండిట్ నెహ్రూ నా అభిప్రాయాలతో ఏకీభవించడం నాకు చాలా ఆనందం కల్గించింది" అని లియాఖత్ తెలియజేశాడు.

ప్రపంచంలోని తగాదాలలో కెల్లా అత్యంత ప్రమాదభరితమైనది కాశ్మీర్ తగాదాయేనని, యీ తగాదాలో, యే ఒక పార్టీనైనా సమర్థిస్తే, రెండవ పార్టీ ఎదురుతిరుగుతుందని, యీ తగాదా పరిష్కారానికి యేమిచేయాలా అనే సంధిగ్ధావస్థలో అమెరికా చిక్కుకొన్నదని 'టాల్బ'ట్ అన్నాడు.

ఇందుకు లియాఖతాలీ యిలా సమాధానమిచ్చాడు.

"ఈ తగాదాలో యేదో ఒక పార్టీని సమర్థించి రెండవదానికి కంటుగావాలన్న సమస్యకు తావులేదు.

కాశ్మీర్ భారత యూనియన్‌లో చేరేదీ, పాకిస్థాన్‌లో చేరేదీ న్యాయంగా నిష్పాక్షికంగా జనవాక్యానుసారం నిర్ణయించుటకు భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలు సమ్మతించాయి. ఇప్పుడు అమెరికా చేయవలసిందల్లా ఈ 'జనవాక్య నిర్ధారణ' జరిగేట్లు చూడడమే అధర్మ విషయంలో నాకు వత్తాసిగా రావాలని నేను అమెరికానుగాని, మరేరాజ్యాన్నిగాని అడుగను."

కాశ్మీర్ తగాదాలో అమెరికా యెక్కువగా శ్రద్ధతీసుకోవాలని మీరు అభిలషిస్తున్నారా? అని అడుగగా అవునని లియాఖత్ అన్నాడు. "అమెరికాకు నేను రావడంగురించి పలువురు, పలువిధాలుగా తలస్తున్నారు. అమెరికాను డాలర్ భిక్ష పెట్టకలిసిందని అడుగుటకు నేను రాలేదు, నారాక ఉద్దేశ్యమిదిగాదు. పాకిస్థాన్ అవగాహన చేసుకొనుటలో అమెరికాకు తోడ్పడుటకే నేనిక్కడకువచ్చింది

పాకిస్థాన్ భాష, తూర్పు పడమటి పాకిస్థాన్‌లమధ్య రాకపోకల యిబ్బందులు, ఇస్లామిక్ సోషలిజం అంటే అర్థం, పాకిస్థాన్‌లో సాంఘికంగా, రాజకీయంగా తిరిగి వెళ్ళడాన్నిగూర్చి తాను శ్రీగోపాలస్వామి అయ్యంగారితోను, శ్రీ మోహన్‌లాల్ సాక్సేనాతోను సంభాషణలు జరిపినట్లు ఆయన ఈ సందర్భంలో వెల్లడిచేశారు.

తమకు ఇండియాలో మంచి గౌరవం జరిపారని ఆయన అన్నారు. ముఖ్యంగా పండిట్ నెహ్రూ మూడుపార్టు సమిష్టి పత్రికా సంపాదకుల సమావేశానికి హాజరు కావడం గణించదగిన విషయంగా ఆయన పేర్కొన్నారు.

శ్రీలకున్న హక్కులు యీ మొదలగు విషయాలను, లియాఖతాలీ, టాల్బట్, నార్మన్ బ్రౌన్ గారలు చర్చించారు. ఈ బ్రాడ్‌కాస్టు ప్రసంగాల సందర్భంలో బీరం లియాఖతాలీఖాన్ ఇస్పహాని హాజరుగ ఉన్నారు.

భూవిధానసంస్కరణలసంఘం

మదరాసు మంత్రివర్గచర్చ

మదరాసు, మే 8: మదరాసు మంత్రివర్గము ఇవ్వాళ ఉ 11-లకు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను సమావేశమై భూవిధాన సంస్కరణ సంఘ నియామకము గురించీ, రాజ్యఆర్థికములు గురించి చర్చించినట్లు తెలియుచున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు పత్రికా విలేఖరులకు మాదరాసు మంత్రివర్గం ఇవ్వాళ సమావేశమై రాజ్యములో పెట్టుబడి వ్యయమునకు ధనము సేకరించుట గురించి చర్చించినదని తెలిపిరి. 1950-51 లో పెట్టుబడి వ్యయము రు15½కోట్లు అంచనా వేయబడెను. నిరుడు 1949-50లో 12కోట్లు పెట్టుబడి కార్యక్రమము మీద వ్యయ పర్చిరని కూడ మంత్రిగారనిరి.

భూసంస్కరణల సంఘం

మంత్రివర్గము భూసంస్కరణల సంఘం నిర్మాణము గురించి కూడచర్చించెను.

మదరాసు గవర్నరు ప్రభుత్వ విధాన ప్రసంగములో సూచించిన భూసంస్కరణల సంఘ నిర్మాణ సందర్భమున ప్రాథమిక చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వము శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్.ను ప్రత్యేకఉద్యోగిగను శ్రీ కైవార్ ఐ. సి. యస్ కార్యదర్శిగను నియమించిన సంగతి పాఠకులకు విదితమే

భూమి సంస్కరణల సంఘములో చైర్మన్‌తో కూడ 8మంది సభ్యులుండ గలరని తెలియుచున్నది. శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు ఈ సంఘమునకు అధ్యక్షుడుగను శ్రీ కైవార్ కార్యదర్శిగను నియమించబడవచ్చును.

కమిటీ సభ్యుల పేర్లు నిశ్చయం చేసి రేపు ప్రకటించెదరని తెలియుచున్నది.

ఆర్యసమాజ వార్షికోత్సవం

వినాయకరావు విద్యాలంకార్ ఉద్బోధ

హనుమకొండ, మే 8: గత మూడు రోజులనుండి జరుగుతున్న స్థానిక ఆర్య సమాజ వార్షికోత్సవం నేడు ముగిసింది. ఈ మూడురోజులలోను, హంసానందస్వామి, అఖండానందస్వామి, మదన మోహన విద్యాలంకార్ మున్నగువారు ఆర్యధర్మాన్ని గురించి ప్రసంగించారు. నేడు వినాయకరావు విద్యాలంకార్‌గారి ఉపన్యాసంతో ఉత్సవం ముగిసింది. విద్యాలంకార్‌గారు ప్రసంగిస్తూ, ఇండియాకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ఆర్థికస్వాతంత్ర్యం మింకా రాలేదనీ చెప్పి, యీ పరిస్థితిలో మధ్యతరగతివారు అనుభవిస్తున్న కష్టాలను వివరించారు. దేశంలో ఉన్న లంచగొండితనం, చీకటి బజారు వ్యాపారం, అరాజకం మొదలగు వాటిని తొలగించటానికి ఆర్యసమాజ సేవకులుకృషిచేయాలని ఉద్బోధించారు.

ఈ మూడు రోజుల్లోను శ్రీ చంద్రపాల్ అధ్యక్షతను ఆర్యకుమార్ మహాసభ ఒకటి జరిగింది.

నేటి వాతావరణం

మద్రాసు, మే 8: నేడు రాయలసీమ, మైసూరు ప్రాంతాల్లో కొద్దిగా వానలు పడినవి. మిగిలినచోట్ల ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నది. ఈ క్రిందిచోట్ల ఉష్ణోగ్రత ఈ విధంగా ఉన్నది:

రెంటచింతల (గుంటూరుజిల్లా) 108 డిగ్రీలు, కడప 108, అనంతపూర్ 104, బెంగుళూరు 95, బళ్లారి 100, కాకినాడ 100, ఢిల్లీ 102, హనుమకొండ 106, హైదరాబాద్ 97, మచిలీపట్నం 95, మద్రాసు 102, నెల్లూరు 107, విశాఖపట్నం 90.

వరంగల్ జిల్లాలోపోలీసులకుకమ్యూనిస్టులకు సాయుధ సంఘర్షణలు

అనేకమంది దుండగుల మరణం: అనేక ఆయుధాలు పోలీసుల స్వాధీనం

కొత్తగూడెం, మే 5: నిన్న ములకలపల్లి పోలీసు దళంవారికి దుండగులకు మధ్య గుట్ట అడవులవద్ద సాయుధ సంఘర్షణ జరిగిందనీ, అప్పుడు పిసంరాజులు, కొత్తా రాములు, కేసరి అడప్ప, కుంజాముత్యాలు అను నలుగురు దుండగులు మరణించారనీ తెలియవచ్చింది. పోలీసులలో ప్రాణనష్టం సంభవించలేదట.

మూడవ తేదీన పై పోలీసు దళంవారికి దుండగులకు జోన్నలగూడెం, మొగరాల గుప్పల మధ్యనున్న అడవీ ప్రాంతంలో సాయుధ సంఘర్షణ జరిగింది. ఇందులో కొండ్రు రాజయ్య అను దుండగీడు మరణించాడు. అతనివద్ద ఒక తుపాకి దొరికింది.

ఒకటవ తేదీన పాల్వంచ పోలీసులు మాయవరం గ్రామంపై దాడిచేసి, వర్సి ముత్యాలు అను విధ్వంసక దళం సభ్యుని కాల్చి చంపివేశారు. అతనివద్ద ఒక తుపాకి, తుపాకిమందు, రెండు టోపీలు దొరికినవి.

మూడవ తేదీన ఒక పోలీసు దళంవారు సాయెవరం గ్రామంపై దాడిచేసి, అజ్ఞాతవాసం గడుపుతున్న ఒక కమ్యూనిస్టును పట్టుకొన్నారు. అతనివద్ద రెండు మెషీన్ తుపాకులు, గన్ లోడరు చిన్న ఆయుధాలు దొరికినవి.

రెండవ తేదీన పోలీసుదళం ఒకటి కమ్యూనిస్టులకొరకు వాహనుండవ అడవులను గాలిస్తుండగా వారికి, కమ్యూనిస్టులకు సాయుధ సంఘర్షణ జరిగింది. ఇందులో శ్రీరాములు, బోడెయ్య అను యిద్దరు కమ్యూనిస్టులు కాల్చి చంపబడినారు. పోలీసులకు అక్కడ కొన్ని కాకిదుస్తులు, ఆయుధాలు దొరికినవి.

ఇండియా-పాకిస్థాన్‌లలో కాందిశీక ఆస్తులు

మేతవవారంలోకరాచీలోసమావేశం

కరాచీ, మే 7: కాందిశీకుల ఆస్తుల సమస్యను చర్చించే నిమిత్తం ఇండియా, పాకిస్థాన్‌ల మంత్రులు కరాచీలో మే 15 20 తేదీలమధ్య సమావేశం కావచ్చునని తెలియవచ్చినది. ఈసమస్య విషయంలో ఏదో ఒక ఏర్పాటు చేసుకుని తీరాలని ఉభయదేశాలు నిశ్చయించుకున్నట్లు అభిజ్ఞవర్గాలు చెపుతున్నాయి. మొత్తానికి ఒక సమాధానానికి రావాలనే ఉభయులూ నిశ్చయించుకున్నారట.

అసలు ఈసమస్యను మళ్ళీ చర్చించాలని పండితనెహ్రూ కరాచీ వచ్చినప్పుడే మొదట ప్రతిపాదించబడినది. మంత్రులు సమావేశం కావాలని మార్చి పాకిస్థాన్ కాందిశీకమంత్రి కరాబుద్దీన్ ఢిల్లీ వచ్చినప్పుడు నిశ్చయించబడినది. కాందిశీక సమస్యపై ఒక ఒప్పందానికి రావాలని భారత కాందిశీకమంత్రి శాస్త్రీ ఇటీవల కరాబుద్దీనుకు వ్రాసిన ఒక లేఖలో ఉద్ఘాటించాడు.

పాకిస్థాన్‌మంత్రి ప్రశంస

కరాచీ, మే 7: నెహ్రూ లియాఖత్ ఒప్పందాన్ని అమలు జరిపే విషయంలో ఇండియాలోని అందరు నెహ్రూ నాయకత్వంక్రింద కృతనిశ్చయబుద్ధితో పనిచేస్తున్నారు అని పాకిస్థాన్ అంతరంగిక శాఖామంత్రిఖ్వాజాషహబుద్దీన్ ఉద్ఘాటించారు. ఆయన నేటి మధ్యాహ్నమే ఢిల్లీనుంచి ఇచ్చటకు చేరుకున్నారు.

సస్యాభివృద్ధి కార్యక్రమం

చెరువుల మరమ్మతుకు ప్రభుత్వ ఏర్పాట్లు

ఆంధ్ర కాహారోత్పత్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ స్కీములవివరాలను తెలుపుచూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది. ప్రకటన పూర్వభాగం ఇదివరకే ప్రకటింపబడినది. మిగతా దిగువ ప్రకటింపబడినది.

చెర్వుల మరమ్మతు

మన రాజ్యములో 838 పేల పైచిలుకు పంట చెర్వులున్నవి. వీనిలో 29 వేల పైచిలుకు పనికారువి. అనేక సంవత్సరములుగ వండుపట్టి పోయినందున 5 ఏళ్ళమీద పడిపోట్లు ఖర్చుపెట్టి ఈ చెర్వులను నీరు పుష్కలముగ వుండేలాగున త్రవ్వించి మరమ్మతు చేయు నిమిత్తం 1949 ఆగస్టులో ప్రభుత్వము వారు మంజూరు చేసిన స్కీము ననుసరించి, 11½ లక్షల టన్నుల అధికపంట లభించగలదు. మరమ్మతు చేసినా బాగుపడని చెర్వుల జోలికి పోరు. ఈ స్కీము కాలములో కుడి మరమ్మతు బాధ్యతను రైతులపైని బంధము చేయరు. 1944 నుండి 1950 ఫిబ్రవరి పర్యంతము నూతుల సబ్సిడీకి గాను రు 541, 12, 774 లు ఇవ్వడమైనది. 190458 కి, 107401 బావులు పూర్తి అయినవి. ఇందువల్ల 128, 418 యకరాలుసాగు అయి 64650 టన్నులు అధికముగ పండెను.

1951 ఆఖరికి కావలసిన ధాన్యము అంతా ఇక్కడే పండించ కలసియున్నది గనుక వ్యవసాయ స్కీముల విషయములో ఆలస్యము జరుగకుండా పనిసాగేందుకు ప్రభుత్వము వారు ఏర్పాటుచేశారు. 1949 ఏప్రియల్ నుండి నేటి వరకు 46 కొత్త స్కీములు మంజూరు అయినవి. వీనికి గాను 63 లక్షల 33 వేలు వ్యయమగును. ఇప్పుడు పండుచున్న 10795 యకరాలకు తోడు అదనముగ 19, 439 యకరము అయకట్టు క్రిందికి రాగలవు. ఇందువల్ల షుమారు పదవేలు టన్నుల అధిక ఫలప్రాయం లభించును.

కొత్తస్కీములయావలో పాతవనర్లమరమ్మతుమరవలేదు. కుడిమరమ్మతు పట్టుదల లేకుండా వెనుగటి జలాధార బాగుచేతకు ఏర్పాట్లుచేయడమైనది. ఈ సంవత్సరమునకు వెనుకటి 133 ఇరిగేషన్ స్కీములకు తోడు కోటి 17 లక్షల వ్యయంతో 91 స్కీములు అమలుకాగలవు. వీటివలన ఇప్పటి అయకట్టు 22441 యకరాలకు మంచినీటివనరులు లభించుటేగాక కొత్తగ 5,701 యకరాలు అయకట్టులోనికి రాగలవు 22594 టన్నుల ధాన్యము అధికముగా రాగలదు.

ఈపైనిగాక చేపలపంపకమునకు ప్రత్యేకించి ఏర్పాట్లుచేయబడినవి. సముద్రములోకిపోయి చేపలుపట్టుట వానిని భద్రపరచి రవాణా చేయుట, అమ్మకము చేపలపోషణ గురించి పల్లెప్రజలకు తెలియజేయుట మొదలగు స్కీములు అమలుజరుగుచున్నవి.

కాలమాన పరిస్థితులు అన్నీ అనుకూలముగాయుంటే ఈ స్కీములన్నిటి వల్ల అనుకున్న విధముగ ప్రయోజనముంటుందని అధికారులు సస్యాభివృద్ధి కార్యక్రమమును సమీక్షించుచు తెలిపిరి.

ధాన్యసేకరణ కమిటీ

ఇండియాప్రభుత్వము నియమించిన ధాన్యసేకరణ కమిటీవారు జూను మొదటివారంలో గాతమున వేదికను పూర్తిచేయగల్గుదురని తెలియవచ్చుచున్నది. ఈకమిటీ యీ నెలలో దక్షిణదేశములో పర్యటనము చేయ సంకల్పించియున్నది. పైకమిటీవారు మొదటి మే 12 తే బెంగ్లూరుచేరి మైసూరు సంస్థానంలో 16 తే వరకు పర్యటింతురు. అనంతరం 4 రోజులు తిరువాంకూరు, కొచ్చిన్‌లో సంచారము చేసి కొయంబత్తూరుకు వెళ్ళి మే 22 తే మదరాసు చేరెదరు. వారు మే 23 తే విజయవాడకు వెళ్లి 24 తే మదరాసుకు తిరిగివచ్చి మే 27 వరకు యుండి ఉదకమండలమునకు వెళ్లెదరు.

మదరాసు రాష్ట్రంలో ధాన్యం నిలవలు

చెన్నపట్నం మే 5: మదరాసు రాష్ట్రంలో ఏప్రిల్ 29 వ తేదీని 2276 794 టన్నుల ధాన్యం నిలవయుండెను. తత్పూర్వ వారంలో 293423 టన్నులు యుండినవి. ప్రస్తుతం వారానికి 30 వేల టన్నులవంతున ధాన్యంఖర్చు అగుచున్నది. పైవారములో 14137 టన్నుల ధాన్యం సేకరింపబడెను. ఈ మొత్తం అంతకు ముందువారం కొత్తం కంటే 4553 టన్నులంతకువ.

మే 4 వ తేదీని మదరాసునగరములో 61 రోజులకు సరిపోయే 21239 టన్నుల బియ్యము నిలవయుండెను.

యావద్భారతానికి వంగరాష్ట్రం మార్గదర్శకం కావాలి

గవర్నరు కట్జూ విజ్ఞప్తి

కలకత్తా, మే 6: పశ్చిమ బెంగాలు గవర్నరు డా॥ కైలాసనాథ్ కట్జూగారు ఇండియా-పాకిస్తాన్ ఒడంబడిక గురించి నేటి రాత్రి రేడియోలో ప్రసంగంచేస్తూ, భారతదేశం ఈనాడొక మహావిషమ సంధిగ్ధావస్థలో ఉన్నదనీ, ప్రజలీనాడు ఏదారిపడతారు అన్నదానిమీదనే దేశ భవిష్యత్తు తరతరాల భావి సౌభాగ్యం ఆధారపడి ఉంటుందనీ అన్నారు.

"బెంగాలు ప్రజలు స్వాతంత్ర్యపోరాటంలో యెప్పుడూ అగ్రగాములై తక్కిన దేశానికి మార్గదర్శకులుగా ఉండేవారు. కాలం తెచ్చిపెట్టిన ఈ కొత్త అగ్నిపరీక్షకు కూడా ధైర్యంగా నిలబడి మీ శక్తి సామర్థ్యాలను తిరిగి ఇంకోసారి ఋజువు చేసుకోగలరని విశ్వసిస్తున్నాను. గతాన్ని విస్మరించి ఇండియా పాకిస్తాన్లకు శాంతి సౌభాగ్యాలను చేకూర్చటానికి మీరు ప్రయత్నం ఆరంభించాలి.

బెంగాలులో మన ప్రయత్నం సఫలమై ఉభయ మతవర్గాలమధ్య సామరస్యాన్ని పుష్టించగల్గినట్లయితే, పంజాబు మొదలైన ఇతర ప్రాంతాలలోగూడా ఒక నూతన ధూతం స్వర్గాన్ని నిర్మించటానికి మనం దారితీసినవారం అవుతాము. అవతలిపక్షంవారి చిత్తశుద్ధిమీద ప్రజలలో ఇంకా నమ్మకం కలగలేదు. కాని పరిస్థితులు యెప్పుడూ ఒకే రీతిగా ఉండవు. భారతదేశమూ, ప్రపంచమూ కూడా బెంగాలు ప్రజలమీదనే చూపు పెట్టుకొని ఉన్నది.

ఇండియా పాకిస్తాన్ ఒడంబడిక ఫలిస్తుందా ఫలించదా అన్నది ఇరువైపులా ఉన్న అల్పసంఖ్యాకవర్గాలమీద ప్రధానంగా ఆధారపడివుంటుంది. తూర్పు, పశ్చిమ బెంగాలుల మధ్య సామరస్యాన్ని అభివృద్ధి చేయటానికి ఎప్పటికప్పుడు పైనుంచి స్థితిగతులను సమీక్షిస్తూ ఉండటానికి ఈ ఒడంబడికలో తగినఏర్పాట్లు చేయబడినవి.

ఈ పరీక్షా సమయంలో బెంగాలు ప్రజలు తమసాహసస్థయిర్యాలు తిరిగినిరూపించి ఇండియా పాకిస్తాన్ల చరిత్రలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించగలరని విశ్వసిస్తున్నాను."

ఢిల్లీ ఒడంబడికలో కనివిని ఎరుగని కొత్తవిశేషం

కలకత్తా, మే 6: ఇండియా ప్రభుత్వ మంత్రివర్గంలో కొత్తగా ఒక సహాయ మంత్రిగా నియమింపబడిన సి.సి. బిశ్వాస్ గారు తాము యీ మంత్రిపదవిని స్వీకరించుటకు గల కారణములను యీ క్రింది రీతిగా వివరించిరి.

నెహ్రూ లియాకతాలీఖానుగార్లు వ్రాసికొన్న ఢిల్లీ ఒడంబడికలో ఒక వింత విశేషం కలదు. ఇండియా ప్రభుత్వము తాలూకు మంత్రిని పాకిస్తానులోను పాకిస్తానుప్రభుత్వమంత్రిని ఇండియాలోనునియమించి పదరు ఢిల్లీ ఒడంబడికే సక్రమంగా అమలు జరుగుచున్నదో లేదో వారిద్వారా కనిపెట్టి చూచుచుండవలెనని ఆ ఒడంబడికలోకలదు. ఒకస్వతంత్రరాజ్యం తాలూకు మంత్రి ఇంకొక స్వతంత్రరాజ్య ప్రభుత్వ వర్గంతో కలిసి పని చేయుట ఏరాజ్యాంగ విధానములోను ఇదివరకులేదు. ఇది కనినిని యెరుంగని అపూర్వ విశేషం. ఈవిధమైన నిబంధన యెరుటి ఈ ఒడంబడికలోకలదు. అందువల్ల ఈ ఒడంబడిక నిరర్థకమైనదికాదు. ఈ ఒడంబడిక వ్యర్థమైనదనే అభిప్రాయంతో బెంగాలీలైన ఇద్దరుమంత్రులు కేంద్ర మంత్రివర్గంలోనుంచి రాజీనామా నిచ్చి వెళ్లిపోయిరి. అట్లయి నప్పటికి యీ ఒడంబడిక ప్రయోజన కరమైనదనే నమ్మకము నాకు కలిగినది. అందువల్లనే యీ మంత్రిపదవిని కేంద్ర మంత్రివర్గంలో చేను స్వీకరించ గల్గితిని.

పదివేల నోట్లతో బ్యాంకి బంట్రోతు సరారి

లింగిచెట్టిపిళ్ళయందలి దీనా బ్యాంకి బంట్రోతు గోపాల్ అనే 17 ఏండ్ల కుర్రవాని వశంలో బ్యాంకి అధికారులు 10 వేల రూపాయల కరెన్సీ నోట్లను చిల్లరమార్చి తేనటానికి యివ్వగా వాడా మొత్తాన్ని తీసుకొని పారిపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయబడెను.

పాములవాడికి త్రాచుపాము కాటు

నాగా, మే 6: ఈనెల పట్టణం నడివీధిలో ముంగిలిపాములవాడొకడు బుట్టలు తీసి పాములను ఆడిస్తూ ఆడిస్తూ ఉండగా, కొత్తగా పట్టిన 18 అంగుళాల నాగుబాము ఒకటి కస్సుమని యెదురు తిరిగి పాములవాణ్ణి కాటువేసింది. పాములవాడు, వెంటనే చనిపోయినాడు; ఇరవై చిన్నతనంనుంచి మొత్తంమీద 97 రకాల పాములుపట్టాడు. చాలా పాములకలకత్తా జంతుప్రదర్శనశాలకు కూడాపంపాడు.

లండన్‌లో గాంధి స్మారకమందిరం

భారతీయ విద్యార్థులకృషి

లండన్, మే 5: ఇక్కడి భారతీయ విద్యార్థిసంఘపు ఒకటి ఫిన్స్‌బరీ పార్కులో గాంధీజీ స్మారకార్థం ఒక మందిరాన్ని నిర్మించ తలపెట్టింది. ఈ మందిరానికి లండన్‌లోని భారతీయ హైకమీషనరు వి. కె. కృష్ణమీనన్ గారు ఈనెల శంకుస్థాపన చేశారు. పునాదిమీద అమర్చబడిన పాలరాతి ఫలకంపై గాంధీమహాత్ముని ఈ క్రింది వాక్యాలు చెక్కబడినవి:—

"ఇటీచట్టూ ప్రకారం కట్టుకొని కిటికీలు మూసుకొని గదిలో కూర్చోవాలని నాకులేదు. వివిధ దేశాలనుంచి వచ్చే సంస్కృతి నాగరకతా వాతావరణం స్వేచ్ఛగా నా ఇంట్లోకి ప్రవేశించాలి. ఆ వాతావరణాన్ని స్వేచ్ఛగా పీల్చటం వరకే నాకభిమతంకాని దాంట్లో తలమునకలై కొట్టుకొపోవటం మాత్రం నాకిష్టం కాదు." అని.

భారతప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విద్యార్థి సమాజానికి ఆర్థిక సహాయం చేస్తున్నవి.

నెహ్రూ సందేశం

భారతప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపనోత్సవసందర్భాన ఈ క్రింది సందేశం పంపారు:—"భారతదేశానికీ బ్రిటనుకు గల సాంస్కృతికసంబంధం ఈ నాటిదికాదు. భారతదేశంలో అనతికాలంలోనే విశ్వవిద్యాలయాలు కూడా హిందీలోనే బోధన ప్రారంభించనున్నవి. కాని ఇంగ్లీషుద్వారా జ్ఞానాన్వేషణ చేయాలన్న ఔత్సుక్యంతో భారతీయ విద్యార్థులు చిరకాలం లండనుకు వస్తూపోతూ ఉంటారు. భారతీయవిద్యార్థులకు లండను అంటే ఉన్నంత ఆకర్షణ మరే విదేశీయ నగరం మీద లేదు. ఈ కొత్తవిద్యార్థి మందిరికి నాశుభాకాంక్షలు అందజేయగోరుతున్నాను.

విదేశాంగశాఖ ఉద్యోగాలలో స్త్రీలకు అవకాశం

న్యూఢిల్లీ, మే 6: భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ఉద్యోగాలలో స్త్రీలకు అవకాశం కల్పింపబడింది. అయితే, వీరు, అవివాహితలు, లేక విత్తంతులు అయి ఉండాలని, వివాహమైన వెంటనే రాజీనామా యివ్వాలనే షరతుమీద వీరికి ఉద్యోగాలివ్వబడును.

లండన్‌కు మున్షీగారి రాక

లండన్, మే 6: కె. యమ్. మున్షీ గారు న్యూయార్కునుంచి సతీ సమేతంగా నేటి మధ్యాహ్నం లండన్ చేరుకున్నాడు. 9 వ తేదీన వీరు లండన్‌నుంచి ఇండియాకు బయలుదేరుతారు.

మే 14 న సిమ్లాకు రాజేన్‌బాబు రాక

సిమ్లా, మే 6: అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ మే 14 న సిమ్లా వస్తారు. మే 16 న పురపాలకసంఘం సమ్మానం జరుపుతుంది. మే 19 న శాసనసభలో గాంధీజీ చిత్రపటావిష్కరణ జేస్తారు. ప్రసాద్ గారు ఇక్కడ సుమారు 10 రోజులుంటారు.

కోతులసంహారం

సిమ్లా, మే 6: అధికాహారోత్పత్తి కార్యక్రమంలో భాగంగా పంజాబులో కోతుల బెట సాగుతోంది, గత ఫిబ్రవరి నెలాఖరువరకు రాష్ట్రంలో 8 జిల్లాలలో 36 వేల కోతులు కాల్చి చంపబడినట్లు అంచనా వేశారు.

కాలికట్‌లో ఆలిండియా రేడియో స్థాపన

కాలికట్, మే 6: భారత ప్రభుత్వ సమాచార శాఖామంత్రి ఆర్. ఆర్. దివాకర్, మే 14 వ తేదీ ఆదివారంనాడు సాయంత్రం అయిదుగంటలకు కాలికట్ ఆలిండియా రేడియోకు ప్రారంభోత్సవం చెయ్యగలరని తెలుస్తున్నది.

ఈ రేడియో ప్రారంభంతో ఆయా భాషా ప్రాంతాల కన్నిటికీ రేడియో స్టేషనులు నిర్మించాలను కొన్న ఆలిండియా రేడియోవారి ప్రణాళిక పూర్తికాగలదట.

మద్రాసు గవర్నరు ఈసందర్భంలో కేరళ ప్రజలందరికీ ఒక సందేశం ప్రసారం చెయ్యగలరట. పనిమటి తీరవాసులకు ఈస్టేషను బాగా ఉపయోగించ గలదట.

తాడేపల్లిగూడెం పాఠశాలల్లో స్కూలుఫైనల్ క్లాసు ప్రారంభం

తాడేపల్లిగూడెం, మే 5: తాడేపల్లిగూడెం బోర్డు హైస్కూలు యందు కొత్తసంవత్సరంనుంచి 'స్కూలుఫైనల్ క్లాసు' ప్రారంభించుటకు విద్యాశాఖ డైరెక్టరు అనుమతియిచ్చిరి.

హైద్రాబాద్ చేనేత కార్మిక మహాసభ

వెల్లోడీగారి హితవు

హైద్రాబాద్, మే 6: హైద్రాబాద్ ముఖ్యమంత్రి ఎం. కె. వెల్లోడీగారు నేడు హైద్రాబాద్ చేనేత కాంగ్రెస్ వార్షిక సభను ప్రారంభిస్తూ, సంస్థానంలోగల 180 వేలమంది చేనేత కార్మికులు తమ వ్యాపారాన్ని సహకార పద్ధతులమీద నడుపుతూ బలపరిచాని ఉద్బోధించారు. ప్రభుత్వము వీరికి తనసహకారమీయగలదనీ, అయితే మొత్తంగా ప్రభుత్వంమీద ఆధారపడకుండా స్వశక్తిమీద ఆధారపడటం యుక్తము కాగలదనీ సలహా యిచ్చారు. ఈ కార్మికులకు అవసరమగు లెక్కలను తయారుచేసి యుంచుట, చేనేత వస్త్రాలను తనిఖీచేసి అభివృద్ధికి సూచనలు చేయుట, మొదలైనవాటి ద్వారా ప్రభుత్వము కార్మికులకు సహాయపడగలదన్నారు. చేనేత ఉత్పత్తికి విదేశాలలో మంచి మార్కెటు సంపాదించవచ్చునీ, అయితే యుద్ధకాలం నేతమిల్లులు చేసిన తప్పులను వీరు చెయ్యరాదనీ హెచ్చరించారు. చేనేత కార్మికులు ఉత్తమ ప్రమాణమైన నేతపద్ధతులను అవలంబించాలనీ, అప్పుడే విదేశీమార్కెట్లలో పోటీ చెయ్యటానికి వీలుందనీ అన్నారు.

వీరికి ముందు హైద్రాబాద్ ఆర్థిక మంత్రి సి. వి. ఎస్. రావుగారు హైద్రాబాద్ చేనేత ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. సంస్థానంలో 20 లక్షల మగ్గాలున్నాయనీ, వీటితో సంవత్సరానికి 15కోట్ల రూపాయల వస్త్రం ఉత్పత్తి చేయబడుతున్నదనీ అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు యీ పరిశ్రమ ప్రాముఖ్యమును గ్రహించి సాయనీ ప్రస్తుతం దాని నెదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను అధిగమించుటలో యిని సహాయపడగలవనీ అన్నారు. ఈ పరిశ్రమ ముందు ముందు యింకా అభివృద్ధికి వచ్చే అవకాశం ఎంతో ఉన్నదన్నారు.

సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగిస్తూ, హైద్రాబాద్‌లోని చేనేత కార్మికులు ఐకమత్యంతో తమ నెదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసుకొంటున్నందుకు అభినందనలు తెలియ జేశారు. తర్వాత సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబరరావు బిందూగారు ప్రసంగించారు. మహాసభకు కొండా లక్ష్మణ్ గారు అధ్యక్షత వహించారు.

20 వేల ఖైదీలకు 115 లక్షల వ్యయం

గోపాలరెడ్డిగారి ప్రకటన

కోయంబత్తూర్, మే 6: క్రిందటి సంవత్సరం, మద్రాసు ప్రభుత్వం 20 వేల ఖైదీలకు 115 లక్షలరూపాలను వ్యయపరచిందని, ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు చెప్పారు.

కోయంబత్తూర్‌లోని భారత వాణిజ్య మండలి వారొసగిన సన్మానమునకు సమాధానమిస్తూ సామాన్య ప్రజల్లో గౌరవమును అభివృద్ధి చేయుటలో అంతా ప్రభుత్వానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

తాను ఆర్థిక మంత్రిపదవి స్వీకరించి నప్పటినుండీ ప్రభుత్వవ్యయం పెరిగిందని చెబుతూ, పై విషయాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. తాను జైల్లోఉన్న కాలంలో 'ఏ' క్లాసు ఖైదీకి రోజుకు 4½ అణాలిచ్చేవారని, యిప్పుడు 'సి' క్లాసుఖైదీకి రోజుకు 0-12-6 యిస్తున్నారని చెప్పారు. ఇదేగాక, కాంతి భద్రకల రక్షణకు, అధికాహారోత్పత్తి కార్యక్రమానికి విద్యాభివృద్ధికి యింకా అనేక స్కీములకు ప్రభుత్వం కోట్లకొలదీ ఖర్చు చేయవలసివస్తున్నదని అన్నారు. ఈ స్కీములకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఋణాలు తెచ్చుకోవడం అసాధ్యమని రెడ్డిగారు చెప్పారు ప్రభుత్వ ఆదాయంబాగానే ఉన్నదని, అమ్మకం పన్నులవల్ల యేటేటా ఆదాయం పెరుగుతోందని చెప్పారు.

కలెవరంలో గ్రామ రక్షకదళం

తెనాలి, మే 4: ఈ తాలూకా కలెవరం గ్రామంలో ప్రతినిత్యం రాత్రిళ్లు కమ్యూనిస్టు అరాచకర్యల నరికట్టుటకు గాను గ్రామరక్షకదళం ఏర్పాటయి 200 మంది పౌరులు కర్రలు, బాకులు, బల్లెములు వగైరా ఆయుధాలు తీసుకొని రాత్రిఅంతయూ వెళ్లవారువరకు గ్రామం రక్షించుకుంటూ వున్నారు. వీరికి తెనాలి తాలూకా పోలీసువారు సహాయంగా పని చేయుచున్నారు. గ్రామంలోని కమ్యూనిస్టులు చాలామంది పన్నుపూస బేరం అనే పేరుతో ఇతర గ్రామాలలో తిరుగుచున్నారని తెలియుచున్నది.

(స్వ. వి.)

ఆదివారపత్రికల రవాణా సౌకర్యాలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

బొంబాయి, మే 6: భారతీయ భాషా పత్రికల సంఘం ఈనెల భారతప్రభుత్వానికి ఒక విన్నపం పంపిస్తూ ఆదివారంనాడు పత్రిక రవాణా కూడదనే నియమాన్ని పత్రికల విషయంలో వర్తింప జెయ్యకూడదని కోరారు.

ఈ భాషాపత్రికల సంఘ కార్యదర్శి ఈనియమంవల్ల ఆదివారపత్రికకు నష్టం కలుగుతున్నదనీ, పత్రికలు ప్రజోపయోగకరమైనదనీ, అనేకమైన పత్రికలు ఆదివారంనాడు ప్రకటించడం జరుగుతున్నదనీ అందుచేత ఈనియమం తొలగించాలని కోరారు.

స్థానిక తంతివార్తలు

మే 8 వ తేదీనుండి అమలు

మదరాసు, మే 6: మే 8 వ తేదీ నుండి గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసులలోను తపాలా తంతి ఆఫీసులలోను స్థానిక తంతివార్తల పద్ధతి ఇండియా ప్రభుత్వము అమలుపరుస్తున్నది. అందుకు యీ క్రింది రేట్లు ఛార్జిచేయబడును.

8 పదాలు అంతకు తక్కువ తంతివార్తలకు ఎక్స్‌ప్రెస్ 0-12-0 ఆర్డినరి 0-6-0
ప్రతి అదనపు పదానికి ఎక్స్‌ప్రెస్ 0-1-0 ఆర్డినరి 0-0-6 తంతి ఆఫీసుల పనివేళలలో ఆర్డినరి తంతివార్తలు అన్ని ఆఫీసులలో స్వీకరించబడును. కాని ఆఫీసు మూసియున్న సమయంలో ఈ తంతి వార్తలు ప్రభుత్వ తంతి ఆఫీసులలో మాత్రమే అదనపు ఛార్జి పుచ్చుకొని అంగీకరింతురు.

స్థానిక తంతివార్తలను ఈ క్రిందిస్థలాల నుండి పంపడము అందుకొనడము జరుపుకొనవచ్చు.

మదరాసు: మదరాసు నగరం సెంట్ థామస్ మౌంటు, పేలా చేరి, తిరువత్తియూరు, తిరువాన్మియూరు, విల్లివాక్కం, కొన్నూరు, పల్లావరం, పాతపల్లావరం.

నగరంలో వైజ్ఞానిక సప్తాహం

మదరాసు, మే 6: హిందీ కళాసమందిరం మే 7 తేదీనుండి 14 వరకు వైజ్ఞానిక వారము జరుపుచున్నది. మే యవడా॥ పి. వి. చలియన్ ఉత్సవములను ప్రారంభించెదరు. శ్రీ అల్లాడి కృష్ణస్వామిగారు అధ్యక్షత వహింతురు. ఎనిమిది రోజుల పాటు భారతీయ సంస్కృతికి సంబంధించిన ఏదో ఒక విషయముపై చర్చ జరుగుతుంది.

ఈ వారములో విశేషమేమన హిందీ రచయితల సమ్మేళనము దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షుడు శ్రీ జినరాజదాస అధ్యక్షతను మత విషయకమైన చర్చ, డా॥ సి. పి. రాయ్ చౌదరి అధ్యక్షతను లలితకళలు గురించి చర్చ జరుగుతుంది. వీనిలో శ్రీమతి రుక్మిణీ అరుండేలు పాల్గొనెదరు.

హిందుస్తానీ వేసవి తరగతులు

మదరాసు, మే 7: హిందూస్తానీ వేసవి తరగతులు మే 10 నుండి మాంబళం పరస్వతీ హిందీ విద్యాలయం త్యాగరాయ నగర్, రామకృష్ణామిషన్ హైస్కూలు, మౌంటులోని హిందీ విద్యాలయం త్యాగరాయనగర్‌లోని హిందీ ప్రచార సభ ఫిర్కా ఆఫీసులలో ఉదయం 7-30 నుండి 8-30 వరకు సంభాషణల ఫక్కీలో నడుపబడునని ద. భా. హిందీప్రచారసభ ఫిర్కా ఆర్గనైజరు శ్రీ యస్. వి. కృష్ణన్ ప్రకటించుచున్నారు.

దొంగసారాయము నుంచుకొన్నందుకు అరెస్టు

దొంగ సారాయము నుంచుకొనియున్నందుకు చాకలపేటలో ముస్లిని పోలీసులు శుక్రవారం అరెస్టుచేసిరి.

బాలభటుల సంఘం

బాలభటులసంఘం స్త్రీయకమిషనరు డా. ఏ. లక్ష్మణస్వామి మొదల్యారుగారు ఇండియా పదిలి వెళ్ళునపుడు రా. సా. టి ఆర్. కోదండరామ మొదల్యారు రాష్ట్రీయ అసిస్టెంటు కమిషనరు వారి పనులు కూడా చూచు కొనెదరు.

ట్రిగ్వేలీ ప్రకటన

జెనీవా, మే 7: మంగళవారంనాడు పత్రికా ప్రతినిధుల సమావేశం జరిపి తన మాస్కోయాత్రకు సంబంధించిన వివరాలను ప్రకటిస్తానని ట్రిగ్వేలీ అన్నాడు.

యూరోపీయ ఆర్థిక కమీషన్ కార్యదర్శి సువ్వార్ బర్డాలీ శుక్రవారంనాడు మాస్కో వెళ్లాడు.

ఐక్యరాజ్యసమితి సహాయం తీసుకొని ప్రాచ్య పాశ్చాత్య సంఘర్షణను తుడుముట్టించారనీ, ఈ సంఘర్షణ విరమించడం ఆర్థికంగా రష్యాకే లాభదాయకమనీ, ప్రో॥ ముర్దాలీ కలిసి రష్యాకు నచ్చజెప్పటానికి ప్రయత్నిస్తారు. (గ్లోబ్.)

బొంబాయికి సర్దార్ పటేల్ రాక

11 వ తేదీన కొచ్చిన్‌కు ప్రయాణం

బొంబాయి, మే 7: ఇండియా ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఒక ప్రత్యేక విమానంమీద ఈనెల ఉదయం 10-50 నిమిషాలకు ఢిల్లీనుంచి బొంబాయికి వచ్చారు. వీరితో వీరి కుమార్తె మణిబెన్ పటేల్ కూడా ఉన్నారు.

బొంబాయి దేశీయశాఖామంత్రి విమానాశ్రయంవద్ద వీరికి స్వాగతం ఇచ్చారు. మొరార్జీ దేశాయితో బొంబాయి ప్రభుత్వకార్యదర్శి ఎమ్. డి. ఛట్ మొదలైన ప్రముఖులుకూడా ఉన్నారు.

సర్దార్ పటేల్ బొంబాయిలో మే 11 వరకు ఉండగలరనీ, పిమ్మట బి. ఎన్. యస్. ఢిల్లీ నాకలో కొచ్చిన్ వెళ్లగలరనీ, మే 18 వ తేదీకి తిరిగి బొంబాయి రాగలరనీ తెలుస్తున్నది.

ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ కొత్తనాయకుని ఎన్నిక

కటకం, మే 6: ఒరిస్సా అసెంబ్లీ సభలోని కాంగ్రెసు పార్టీయొక్క జరూరు సమావేశము యీ నెల 11 తేదీని జరుగును. ఒరిస్సాప్రధానియగు హరికృష్ణమెహతాబుగారు కేంద్ర ప్రభుత్వ మంత్రిగా నియమింపబడినందున వారి స్థానే ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెసుపార్టీకి క్రొత్తగా మరొక నాయకుని ఎన్నుకొను నిమిత్తమై యీ జరూరు సమావేశము జరుపబడుచున్నది. నేటి సాయంకాలము మెహతాబుగారు కటకమునుండి పూరీకి పోవుచున్నారు. అచట ఒరిస్సా గవర్నరైన అసఫాలీగారిని సందర్శించెదరు.

హరికృష్ణ మెహతాబ్

కటకము, మే 6: కేంద్ర ప్రభుత్వములో మంత్రిగా నియమింపబడిన శ్రీ హరికృష్ణమెహతాబ్‌గారు ఈ నెల మధ్యభాగములో ఢిల్లీకి బయలుదేరి వెళ్లునని అనుకొనుచున్నారు.

సిరివేలు గ్రామంలో సర్వోదయాశ్రమ స్థాపన

మద్దినారాయణరెడ్డి గారి వితరణ

సిరివేలు, మే 4: ఇబ్రహీంపట్నం తాలూకా సిరివేలు గ్రామంలో మొన్న సర్వోదయాశ్రమం స్థాపించబడింది. ఈ గ్రామవాస్తవ్యులైన మద్దినారాయణ రెడ్డిగారి వితరణవల్ల ఆశ్రమంస్థాపించబడింది. ఉదయాన కొండా వెంకటరంగారెడ్డిగారు పతాకోత్సవం జరిపారు. సీతారాంగారు వైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు. స్వామిసీతారాంగారు వైద్యశాలకుప్రారంభోత్సవంజరుపుతూ, ప్రభుత్వం పూనుకోకపోయినా ప్రాంతీయులందరికి యీవైద్యశాల ద్వారా ఉచితవైద్య సౌకర్యములను కలిగించుట నారాయణరెడ్డిగారి జేకసేవను చాటుతున్నదన్నారు. అనంతరం సీతారాంగారు ఆశ్రమానికి సర్వోదయాశ్రమమని పేరిడి ప్రారంభోత్సవం జరిపారు. స్వామిరామానందతీర్థగారు చర్మ కర్మాగారానికి ప్రారంభోత్సవం జరిపారు.

సంగం లక్ష్మీబాయమ్మగారు పశువైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు. మాడపాటిహనుమంతరావు పంతులు గారు గ్రంథాలయ ప్రారంభోత్సవ మొనరించి, వయోజన విద్యావశ్యకతను గురించి ప్రసంగించారు. సాయంకాలం కొండా వెంకటరంగారెడ్డి అధ్యక్షతను సభలో బూర్గుల రామకృష్ణ రావుగారు పోలీసు చర్యకు పూర్వాపరములలో జరిగిన పరిస్థితిని వివరించారు. డా॥ చెన్నారెడ్డి, జాకారెడ్డిగార్లు వైద్య సమస్యలను గూర్చి, శ్రీరాములుగారు హరిజన సమస్యల పైన, పల్లెర్ల హనుమంతరావు, పుమ్మెత్తల కేశవరావు, రామకృష్ణారెడ్డిగార్లు సంస్థాన పరిస్థితులను గురించి ప్రసంగములు చేశారు. కొండా వెంకట రంగారెడ్డిగారు మద్దినారాయణ రెడ్డిగారి వితరణను ప్రశంసిస్తూ ప్రసంగించారు. నారాయణ రెడ్డిగారి తరపున పులిజాల హనుమంతరావుగారు కృతజ్ఞతా వందనము అర్పించుటతో కార్యక్రమం ముగిసింది.

కవి సమ్మేళనం

కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారి అధ్యక్షతను గత నెల 26 న కవిసమ్మేళనం జరిగింది. గడియారం రామకృష్ణశర్మ ఆకెళ్ల సుబ్రహ్మణ్యం కవి, పులిజాల హనుమంతరాయ .కవి దేవులపల్లి రామానుజరావుగార్లు ప్రసంగములు చేశారు.

చెట్టుపైనుంచిపడిన బాలునిమరణం

ఏ వ తేదీ సాయంత్రం ఎగ్మూరు తపాలాఫీసు సమీపమున 12 యేండ్ల బాలుడు చెట్టుపైనుండి క్రిందికి పడి మరణించెను.

పాన్పేరితాలూకాలో మంచినీటి ఇబ్బంది

కలెక్టరువద్దకు తాలూకా కాంగ్రెసు రాయబారం

మదరాసు, మే 7: పాన్పేరితాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి చెంగల్పట్టు కలెక్టరువద్దకు ఈ నెల 4 తేదీన రాయబారమువెళ్లి వర్షముగ లేకపోవుటవలన తాలూకా ప్రజలు పడుచున్న బాధలనుగురించి తెలిపిరి. నిరుద్యోగమును తొలగించుటకు వెంటనే రోడ్ల నిర్మాణమును ప్రారంభించవలెననీ, మంచినీటి సప్లయికి ఏర్పాటు చేయవలెననీ కోరిరి.

ముఖ్యమంత్రి పర్యటన

మదరాసు, మే 6: ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారు కౌరులో మే 10 తేదీన కొడైకెనాల్ వెళ్లి మే 15 వరకు అచట వుండెదరు. మే 16న మున్నార్‌లోని పల్లివాసల్ పవర్ స్టేషన్ పరిశీలించి సంతసించి, దేవికులం చూచుకొని 16న ఉడమల్‌పేటలో పౌరసన్మాన పత్రము స్వీకరించెదరు. 17 తేదీన ఉడమల్‌పేటలో ఆపరేటివు యూనియన్ రజతోత్సవమును ప్రారంభించెదరు. పొలాచి, వాల్పారై, కోయంబత్తూరు వ

రేడియో

మే 10 బుధవారం

విజయవాడ

ఉ. 7. తెలుగున వార్తలు 7-15 రుద్రరాజు సుబ్బరాజు 8. ఆంగ్లమున వార్తలు 8-15 గీతాంజలి వి. రామమూర్తి బసవరాజు గేయాలు, 8-30 బి. రామారావు వయోలిన్ మ. 1 బి. రామారావు వయోలిన్ 1-30 ఆంగ్లమునవార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 సితార్ నిలయ విద్వాంసుడు. 2-15 హిందీ పాటము 4 గానసుధ (బి) సా 5-30 మేఘా 8 నరసింహారావు వీణ 6 ఆంగ్లమున వార్తలు 6-20 వి. రామమూర్తిఆష్టపదులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-30 చిత్రవాణి (బి) 7-45 మద్రాసు పలెకి రుద్రరాజు సుబ్బరాజు 8-30 మేదూరి నరసింహారావు వీణ 9 ఆంగ్లమున వా॥ 9-15 పతీసావిత్రి హరికథాకాలక్షేపం. మునుపల్లి వెంకట సూర్యనారాయణ భాగవతార్.

మద్రాసు (ఎ)

ఉ 7-30 రుక్మిణీ యజ్ఞరామన్ వీణ 8 ఆంగ్లమున వార్తలు 8-15 ఉదయ సంగీతం (బి) 8-30 (బి) పలె మ 12-30 ఎ. లక్ష్మీనరసు సితార్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 2-15 హిందీ పాటము 2-30 (బి) పలె 4 (బి) పలె 4-30 పాశ్చాత్య సంగీతం (బి) సా 5-30 చంపక్ సారంగన్ 6 ఆంగ్లమున వా॥ 6-20 అనంతలక్ష్మి నాగరాజన్ 7 వి. వెంకటచలం అయ్యర్ వయోలిన్ 7-30 జంత్రి సమ్మేళనం 8 (బి) పలె 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 హిందీపాటము 9-45 (బి) పలె 10 గాత్రసంగీతం.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా॥ 7-15 ఎస్. వి. సుబ్బయ్య భాగవతార్ (బి) 7-45 (ఎ) పలె 8-30 పి. జ్ఞానలక్ష్మి మ 12 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) పలె 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యము నిలయ విద్వాంసుడు. 2-15 హిందీ పాటము 2-30 మైలాపూరు జి. శివశంకరన్ 4 కె. లక్ష్మి సా 5-30 (ఎ) పలె 6-20 సాయం సంగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం కొండజాతులు కోయలు. ప్రభుత్వ ఆటవీశాఖవారి ప్రసంగము. 7 తెలుగున వార్తలు. 7-15 నిగమశర్మ నిర్యాణము. పాండురంగమహాత్మ్యమునుండి పురాణ కాలక్షేపం. పి. నీలకంఠశాస్త్రి. 7-45 రాష్ట్రపరిపాలనా విషయాలు. మద్రాసు ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ప్రసంగం. 8 మదరసాయి కమ్-రచన గోవిందరాజుల వెంకటసుబ్బారావు 8-30 (ఎ) పలె. 9-30 హిందీ పాటము. 9 45 తిరువరూర్ సాంబశివన్ ఎలెక్ట్రికల్ రికార్డింగు. 10 (ఎ) పలె.

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగువార్తలు. 7-15 సి. సోమలతాదేవి. 7-40 హిందీపాటము 8 ఆంగ్లమున వార్తలు. 8-15 హిందీలో వార్తలు. 8-30 ఖయాల్ ఆసావరి, కుమార్ పిస్సే. 8-50 శ్రీ కిషన్, సితార్. 9-15 తుమ్రీ కుమార్ పిస్సే. 9.30 జాతి కారాయ్ (బి) మ॥ 12-30 రికార్డులు 1-30 ఆంగ్లమున వార్తలు. 1-50 తెలుగున వార్తలు సా. 5 ఖయాల్ సూర్ సారంగ్ కుమార్ పిస్సే 5-20 గీత్ రాజమణి 6 ఆంగ్లమున వార్తలు. 6-20 శ్రీ కిషన్ సితార్ 6-30 గ్రామీణ మహిళ వ్యవసాయ సమస్యలు, తర్గపంట ప్రసంగం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామజీవితము పరిశ్రమము చర్య 8-15 ఆంగ్ల ప్రసంగం. 8.30 ఖయాల్ తుమ్రీ గీత్ కుమార్ పిస్సే జకీరాలీ, రాజమణి 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9 30 శ్రోతలు కోరినపాటలు రికార్డులు.

అద్దె కివ్వబడును

ఆఫీసు, గోడౌన్ వసతి 91' × 28' భారీ స్థలము 83' × 33' న్ను వంటనే అక్రమించుకొనుటకు కారకును. వివరములకు 168, వాల్‌టాక్స్ రోడ్డు, మద్రాసు 1.

"నే నీ దేశస్తుడను"

నాలో విదేశపు రక్తం ఏమీ లేదు. నాకు అందరూ తెలిసేందుకు అందరితోనూ స్నేహంగా ఉంటున్నాను. నన్ను తీసుకు పెళ్లండి మీ యింటికి. మీ పిల్లలకు ఆడిస్తాను నవ్విస్తాను. శరీరబలమూ బుద్ధిబలమూ గల వారినిగా చేస్తాను. ఇరుగూ పొరుగూ మీ బిడ్డలను జూచి మురిసిపోయేటట్లు చేస్తాను ఈనాటే మీ పిల్లలూ నాతో స్నేహాన్ని కలగజేయ గోరుచున్నాను.

ఇట్లు,

జి. డబ్ల్యు. డివోవారి గ్రైప్ టానిక్,

వర్తకులు నిర్మాతలు :

పాఠశాలలో సంస్కృతాధ్యయనం

శ్రీ మాధవమీనన్‌చే ప్రభుత్వ వుత్తర్వు వివరణ

మదరాసు, మే 8: అనేక ఆటంకాలు తొలగిన సంస్కృతము మరల పూర్వపు ఔన్నత్యమును పొందగలదని విద్యామంత్రి శ్రీ మాధవమీనన్ నిన్న సాయంత్రం జార్జిటౌన్, ఉప్పుటూరి ఆళ్వారుచెట్టి రామానుజ కూటములలో జరిగిన శ్రీ పెరుంబుదూరు సంస్కృత కళాశాల (ఉభయ వేదాంతిన్ని నృసింహుడుజూబ్లీ వుత్సవమునకు అధ్యక్షత వహించి చెప్పిరి.

ప్రార్థనానంతరం కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ సి. రంగనాయకులు చెట్టి సభికులకు స్వాగత మిచ్చుచూ కళాశాల తరబడి విద్యార్థులచదువును సంస్కృతము కాళిదాసు, హర్షుడి, భోజుల కాలము నుండి సజీవంగా వుంటూ వచ్చెనని. ఇటీవల ప్రజలలో నైతిక, ఆధ్యాత్మికనీతి క్షీణించిన కారణముగ సంస్కరణ వాంఛ తీవ్రమైనది. తదనుగుణముగ ప్రభుత్వము సంస్కృతమునకు యథాస్థాన మొసగుటకు పూనుకున్నది. కాని మన పురాణములు వేదాధ్యయనము లక్షలాది ప్రజలకు అందుబాటు కాలేదు. భవిష్యత్ విద్యా సంస్కరణలో వృత్తి విద్యతోపాటు సాంస్కృతిక విలువలను బోధించనిచో లాభ మేమీ వుండదు. ఆటువంటి పునరుద్ధరణపు తగిన కార్యక్రమాలు శ్రీ పెరుంబుదూర్ కళాశాలలవంటి వానినుండే రావలసి యున్నదనిరి.

శ్రీ రామానుజాచార్య జన్మస్థానమైన శ్రీ పెరుంబుదూర్ చరిత్రను చెప్పి శ్రీ రంగనాయకులు చెట్టిగారు 60 సం॥ముల క్రిందట 12 మందితో చిన్న పాఠశాలగ ప్రారంభమైన పాఠశాలకు గొప్ప చరిత్ర గొప్ప భవిష్యత్ వున్నదనిరి. వ్యాకరణము, న్యాయ, అలంకార సాహిత్యములను బోధించుచున్న కళాశాలలో విద్యార్థులను ఆకర్షించుటకు తమిళ విద్వాన్ తరగతి ప్రారంభించదలచితిమనిరి. కళాశాలకు విరాళములిచ్చి తోడ్పడుచున్న వారందరికీ కృతజ్ఞత తెలిపిరి.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మాధవమీనన్‌కు సంస్కృతములో సన్మానపత్రము సమర్పించిరి. తరువాత శ్రీ రంగనాథం చెట్టి సంస్కృతములో సంస్కృతము గురించి మాట్లాడిరి.

మంత్రి మాధవమీనన్ కళాశాల నిబ్బందికి, విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేసిరి.

శ్రీ వి. భాష్యం అయ్యంగార్ మాట్లాడుచు సంస్కృతమునకు తగు ప్రాధాన్యము ఇచ్చినందుకు ప్రభుత్వమును అభినందించిరి.

తరువాత శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుచు సంస్కృతమును అభినందించిరి.

ఉభయ వేదాంత శ్రీ అనంగరాచారియార్ స్వామి శ్రీ పెరంబుదూర్‌లో ఈ కళాశాలస్థాపన ఎంతయు ఉచితముగ నున్నదని ద్రవిడ (తమిళ) వేదాంతము లేక శ్రీ వైష్ణవమును ఆచంద్రార్కముండు నట్లు కృషిజరుగునని అరిచుచున్నారనిరి.

విద్యామంత్రి గౌరవ సమ్మానములకు కృతజ్ఞత తెలుపుచూ సంస్కృతమునకు పాఠ్యక్రమములో పూర్వపు స్థానమును ఇచ్చుట తప్ప అంతకుమించి చేసిన ఘన కార్యమేమీ లేదనిరి. ఈ స్వల్ప కార్యమునకు వచ్చిన అభినందనలు చూస్తే ఆశ్చర్యముగ వున్నది. మొదటిభాగ మరించి ఇదేవలి ప్రభుత్వ వుత్తర్వు గురించి వారు అనేక లేఖలు అందినవి. కొంతమంది ప్రశంసించిరి కొంతమంది విమర్శించిరి విడువలపత్రిక ఆ ధోరణి విమర్శలను ఖాతరు చేయుట లేదు. కాని సంస్కృతము అభివృద్ధి పాటుపడే వారే విమర్శించిరి సంస్కృతమునకు ప్రాధాన్యమిచ్చుటలను స్రాంతీయ భావ చచ్చిపోయినంని లేదు తప్పుమార్గము పట్టినానని వారి విమర్శ ప్రాంతీయ భావమను సప్తమకలిపేసి నేను ఏమీ చేయలేదు అది నాకు ప్రత్యేకముగా గాను. సంస్కృతము చదవదలచినవారికి అవకాశం మాత్రం కల్పించాము. ఇది గాంధీ సలహాసంఘము వారి సలహామీద చేసినాము అనిరి.

సంస్కృతము బుద్ధ, జైన మతములు ఇంగ్లీషు దాడులు మండి బయటపడినట్టి ద్రవిడదాడినుండి పూర్వపు ఔన్నత్యము పొందగలదని శ్రీ మాధవ మీనన్ అనిరి.

శ్రీ సి. వేదాచలం పిళ్లగారు అభినందనలు తెలిపిరి.

"ప్రజలను దోచుకోవడం పోవాలి"

కమ్యూనిస్టు పీడకు ఇదే తరణోపాయమని రామానందతీర్థ ఉద్బోధ

పూనా, మే 6: హైద్రాబాద్ సంస్థాన కాంగ్రెసు మాజీ అధ్యక్షులు స్వామి రామానందతీర్థ ఈ నెల ఇక్కడ ప్రసంగిస్తూ ప్రజలను దోచుకునే విధానంపోతే గాని కమ్యూనిస్టుపీడ తొలగదనిఅన్నారు.

ఇక్కడ 'వసంత కాలోపన్యాసాల' సందర్భంలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ స్వామి రామానందతీర్థ ఇంకా ఇట్లాగ అన్నారు.

"సంస్థానకాంగ్రెస్ మా టిమా టికీ శీఘ్రంగా వ్యాపారాత్మక సంస్కరణలు జరగాలని కోరింది. సంస్థానాన్ని విడగొట్టవలెనని సంస్థానపు భవిష్యత్తు ఆధారపడిఉన్నది. సంస్థానాన్ని భాషా ప్రాంతాలుగా విడగొట్టాలని సంస్థానపు కాంగ్రెస్ కోరుతున్నది. ప్రస్తుతం దేశాన్ని భాషాప్రాంతాలుగా విభజించడంలో కొన్ని ఇబ్బందులుండవచ్చును. ఈ సమస్య పూర్తిగా పరిష్కరించేలోగా 8 మహారాష్ట్ర జిల్లాలు, 8 కన్నడజిల్లాలు, బొంబాయితో కలిపివెయ్యాలనీ, మిగిలిన 5 తెలంగాణాజిల్లాలు మద్రాసుతో కలిపి వెయ్యాలనీ సంస్థానకాంగ్రెస్ కోరింది. తాత్కాలికంగా ఈ ఏర్పాటు చెయ్యవచ్చును.

హైదరాబాద్‌లోని ప్రజాస్వామిక శక్తులను ప్రభుత్వంలో చేర్చకపోవడం వల్లనే హైద్రాబాద్ సమస్య పరిష్కారం కావడంలేదు. సైన్యం బాగా ప్రవర్తిస్తున్నా ప్రజాసహకారం లేకపోవడంవల్ల సైన్యం ప్రయత్నాలు ఫలించడంలేదు."

15 జిల్లాల్లో వ్యవసాయ ప్రచారకులు

వ్యవసాయ శాఖవారి అభివృద్ధి పథకాల ప్రణాళిక

ఏలూరు, మే 5: రైతులలో నూతన వ్యవసాయ పద్ధతుల విషయమై ప్రచారము జేసి, వానిపై అభిరుచికల్గించే నిమిత్తం, ప్రభుత్వం వారు రైతులలో నుండే సుమారు 700 మంది 'గౌరవ వ్యవసాయ ప్రచారకులను' నియమించుటకు నిశ్చయించియున్నారు.

వ్యవసాయము విషయములో తీవ్రతరమైన కృషిజేయు ప్రభుత్వం సంకల్పించిన 15 జిల్లాలలో, ఈ స్కీము ప్రభుత్వం అమలు జరుప నిర్ణయించియున్నారు. ఈ పదునైదు జిల్లాల్లో తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాటు, తంజావూరు, తిరుచినాపల్లి, మధుర, తిరునల్వేలి, కోయంబుత్తూరు, సేలం జిల్లాలు. ఈ జిల్లాల్లోని మారుమూలల్లోయున్న గ్రామములకు సైతము వ్యవసాయశాఖ వారి అభివృద్ధి పథకములు, ప్రస్తుతము కంటె త్వరితగతిని వ్యాప్తిచేయుటయే ఈ ప్రణాళిక ఉద్దేశ్యమైయున్నది. అందువలన, ఈ జిల్లాలలో ప్రతి ఫిర్కాకు ఆ ఫిర్కాలోని వ్యవసాయ ప్రముఖుడు వ్యవసాయ ప్రచారకుడుగా నియమింపబడును. ఈ ప్రచారకునికి సహాయముగా వ్యవసాయ శాఖ్రీ ఒకడు నియమింపబడును. ఈ ప్రచారకునికి ప్రయాణ ఖర్చులు, యితర ఖర్చులు నిమిత్తం నెలకు సుమారు 50/- గౌరవభృతి ఇవ్వబడును. ఈ ప్రచారకుడు, ఆ తాలూకా వ్యవసాయ డిమాన్స్ట్రేటరుతో సన్నిహిత సంబంధ మేర్పరచుకొని తన ప్రచార కార్యక్రమము నాగరంపరతేలను. అతడు ఫిర్కాలో రైతుల స్వంతపొలములలో కనీసము 40, లేక 50 చోట్ల అభివృద్ధికరమైన వ్యవసాయ విధానములను అమలుజరిపి ప్రదర్శించుటకు కృషి పల్పవలెను. అంతేగాక గ్రామములలో వ్యవసాయకుల సంఘముల నేర్పర్చుట, వ్యవసాయ ప్రదర్శనములు మొదలైనవి ఏర్పర్చుట అతని విధులైయుండును.

ఈ ప్రణాళిక నమోదు చేసి, ప్రచారకుల నియామకము ప్రారంభమైనది.

పాఠశాల వార్షికోత్సవం

చాకలిపేటలో కార్మికుల ఫ్రిజ్జిరోడు నందు సుబ్బరాయుడు ప్రాథమిక పాఠశాల 51 వార్షికోత్సవం 5 తేదీ నాడు మేయరు దాసి చరియులవారి అధ్యక్షతను జరిగెను. హరిజనశాఖ డిప్టీ డైరక్టరు మస్తుఖులాండి గారు బహుమతులు పంచిరి. బాలికలు జోలపాటలూ పాడిరి. భూమారి కొంతమణి గాంధి హరికథ చెప్పెను. సుందరరాజన్, సుందరమదలను, ఎస్. సుందరవడివేలు, వి. మునుగేశ భాగవతార్, ఇ. కె. మనవాళన, రామలింగంగార్లు పాఠశాల అభివృద్ధిపూర్తి ఉపన్యసించిరి. ఆచార్యులందు అనంతరం, ప్రధానోపాధ్యాయిని వందనము తీర్చిరి.

తిరుపతిలో వేసంగి పాఠశాల

మంత్రి మాధవమీనన్‌గారిచే ప్రారంభోత్సవం

తిరుపతి, మే 6: తిరుమలలో హిందూమతపు వేసంగి పాఠశాలను నిన్నటిదినం మద్రాసు విద్యాశాఖామంత్రి కె. మాధవ మీనన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాలకు రెండవ వార్షిక సమావేశం యిది.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల తిరుమలలో స్థాపితమవవలెనని, బీదవారు కూడా చదువుకొనుటకు వీలైన గ్రామీణ విశ్వవిద్యాలయ మొకదానిని తిరుమలలో స్థాపించవలెనని దేవస్థాన సంస్థాధ్యక్షుడు కె. వెంకటస్వామినాయుడుగారు చేసిన సూచనను మంత్రిగారు మోదించారు. గ్రామీణ విశ్వవిద్యాలయం తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాల మోస్తరుగా ఉండాలని వారు చెప్పారు.

మొదటగా యీ వేసంగి పాఠశాలను స్థాపించుటలోగల ఉద్దేశ్యమును వెల్లడిస్తూ వేంకటస్వామినాయుడుగారు, ఉపాధ్యాయులను హిందూమతాన్ని గూర్చి బోధించటానికి, వారిద్వారా విద్యార్థులకు హిందూమత విజ్ఞానమును అందజేయటానికి యీ పాఠశాల ఏర్పాటు చెయ్యబడిందని తెలిపారు. తిరుపతి దేవునికివచ్చే ధనంతో యాత్రికులకు అనేక సౌకర్యాలు చేయబడుతున్నవనీ, ఇక్కడ దేవస్థానపు ఆదాయంతో ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలనితమ కోరిక అనీ, తిరుమలను ఆరోగ్యక్షేత్రంగా చెయ్యాలని, తిరుమలకు నిరంతరాయమైన జలపరుపాయను ఏర్పాటు చేయటానికి 7 లక్షల రూ॥ స్కీమును, ఘాట్ రోడ్డును బాగుపరచుటకు 8 లక్షల రూ॥ స్కీమును రెంటినీ ప్రభుత్వం వారంగీకరించారని కూడా వెంకటస్వామినాయుడుగారన్నారు.

వెంకటేశ్వర కళాశాల డైరెక్టరు పి. వి. రామానుజస్వామి గారు మాట్లాడుతూ, మనం ఏడాది కొకసారైనా దైవభక్తులం కావాలని, న్యూయార్కు ప్రజలు కొందరు తమ ఆధునిక జీవిత విధానం మీద విసుగుపుట్టి వారాంతంలో భక్తితో సంచరించటానికి ప్రయత్నిస్తున్నట్లు తానీమధ్య పత్రికల్లో చదివానని అన్నారు.

తరువాత మంత్రి మాధవమీనన్ గారు మాట్లాడుతూ దైవభక్తి మత విశ్వాసం లేక ప్రపంచం ఎట్లా చెడిపోతున్నదో ఉపన్యసించారు. హిందూమతపు గొప్పదనాన్ని గూర్చి కూడ ఆయన మాటాడాయి.

వి. వి. శ్రీనివాసయ్యంగార్, భక్తి తత్వజ్ఞులు మొదలైన ప్రముఖులు పంపిన శుభ సందేశాలను పి. వి. రామానుజస్వామి గారు చదివి వినిపించారు.

దేవస్థాన కటాక్షమర్ సి. అన్నారావు గారి వందనాలతో సభ ముగిసింది.

వేదప్రచారావశ్యకత

న్యా॥ పంచాపకేశ అయ్యర్ ఉద్బోధ

మదరాసు, మే 7: న్యా॥ శ్రీ ఎ. యస్. పంచాపకేశ అయ్యర్ నిన్న సాయంత్రం లక్ష్మీపురం యువజనమండలిలో ఉపన్యసించుచూ ప్రపంచములో వేదములు అతి ప్రాచీనమనీ సృష్టికర్త లేని సృష్టి అంటూ పుండదనీ వాని సారాంశమనిరి. వేదములు "ఏకమేవాద్వితీయం" అని కూడ బోధించుచున్నవి. వేద అంటే ఆధ్యాత్మిక జ్ఞానము అని అర్థము. ఋగ్వేదము మంత్రములకు యజుర్వేదము తంత్రి, యంత్రములకు, సామవేదము గానములకు, సంబంధించినవి. ఆథర్వణవేదము వాస్తు చారములకు సంబంధించినదనుచు దానికి బహుళ ప్రచారములేదు. వేదకాలములోని సంఘ నిర్మాణము గురించి వివరించిరి. ఋగ్వేదం "ప్రజ్ఞానం బ్రహ్మ" యనీ, యజుర్వేదం "అహం బ్రహ్మాస్మి" యనీ సామవేదం "తత్వమసి", అథర్వణవేదం "అయం ఆత్మ బ్రహ్మ" యనీ బోధించుచున్నవని శ్రీ పంచాపకేశయ్యర్ అనిరి.

వేదభూమిలో జన్మించుట మహాభాగ్యమనీ వేదములు గురించి తెలుసుకొని వాని వనరుపరించిననాడే భాగ్యము గర్వదాయకమవుతుందని అందువలన వేదములను పవిత్రదయులకు అందుబాటు నేయవలెననిరి.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు సంఘం కార్యవర్గ సమావేశం

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం మే 10, 11 తేదీలలో విజయవాడ, ఆంధ్రరత్న భవనంలో జరుగుతుందని అధ్యక్షులు పట్టాభి నారాయణమూర్తి గారు వ్రాస్తున్నారు.

గుంటూరు తాలూకా కాంగ్రెసు సంఘ కార్యవర్గ సమావేశం

గుంటూరు తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం యీ నెల 13 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు తాలూకా కాంగ్రెసు కార్యాలయములో (కొత్తపేట గుంటూరు) జరుగుతుందని ప్రధాన కార్యదర్శి అగుమల్ల అంజిరెడ్డిగారు ప్రకటించారు.

ఆర్థిక, పారిశ్రామిక, వ్యాపార విషయాలు

సోవియెట్ ఆశ్రిత రాజ్యాలలో చౌకధరలకు సామగ్రి ఉత్పత్తి

విరివిగా స్టర్లింగ్ డాలర్ ఆర్జన ప్రయత్నం

లండన్, మే 8: అంతర్జాతీయ వ్యాపార రంగంలో సోవియట్ వర్గానికి చెందిన దేశాలు విజృంభిస్తున్నవని గ్లోబ్ విలేఖరి తెలియజేస్తున్నాడు. అతిచౌక ధరలకు వివిధ వస్తువులనూ విదేశ మార్కెట్‌లలో కుమ్మించి, అధికంగా డాలర్లనూ స్టర్లింగ్‌నూ ఆర్జించటానికి ఆ దేశాలు ప్రయత్నిస్తున్నవి.

తూర్పు యూరపు దేశాలన్నిటిలోకీ ఎక్కువ పారిశ్రామికంగా ఉన్న జెకోస్లవేకియా చాలా భారీ ఎత్తులో కాలిజోళ్ళనూ, గాజుసామానులనూ, కృత్రిమ రత్నాల ఆభరణాలనూ, టైప్ రైటర్లనూ, వివిధ సామగ్రులనూ ఎగుమతి చేస్తున్నది. ఒక్క అమెరికాకే 4 లక్షల జతల గాలిజోళ్ళను అటలలో ఉపయోగించే నాటివి - జెకోస్లవేకియా ఎగుమతి చేసినది.

"ఇనపతెర" చాటున ఉన్న ఈ దేశాలన్నీ, తాము ఎంత శీఘ్రంగా పరిశ్రమలను నెలకొల్పుతున్నవో అంతశీఘ్రంగా ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ప్రయత్నిస్తున్నవి. ఆ దేశాల వ్యాపార ప్రతినిధులు తమవ్యాపారాభివృద్ధికోసం ప్రపంచ దేశాలన్నిటినీ చుట్టివేస్తున్నారు.

బ్రిటిష్ ఎగుమతి వ్యాపార పరిశోధన సంస్థ తూర్పు యూరప్ దేశాల పరిశ్రమల పరిశీలనార్థం పంపిన నిపుణుడు వచ్చే నెలలో తిరిగివస్తాడనీ, అప్పుడు వాటి చౌకధరల గుట్టుకొంతవరకూ తెలియవచ్చునీ 'ఎంపైర్ న్యూస్' పత్రిక వ్రాసినది. తూర్పు యూరప్ దేశాల ధరలు ఎంతమాత్రం గిట్టింపుకావని ఇక్కడ అభిప్రాయ పడుతున్నారు.

ఒక బ్రిటిష్ బోర్డ్ ఆఫ్ ట్రేడ్ ఉద్యోగి ఈవిధంగా అన్నాడు. "డాలర్లనూ, స్టర్లింగునూ ఆర్జించే నిమిత్తం రష్యా కొంత దంపగ భరించటానికి సిద్ధపడినదనటానికి సందేహం లేదు. పరిశీలకులు అవిశ్రమమై పరిశోధిస్తున్నారు."

జెకోస్లవేకియా ప్రపంచ వ్యాపారాభివృద్ధినిగురించి 'ఇండియన్ మార్కెట్' పత్రిక ఏప్రిల్ 29 వ తేదీ సంచికలో ఈవిధంగా వ్రాసింది. "జెక్ యంత్రపరిశ్రమ ప్రపంచదేశాలన్నిటిలోనూ ఎంతో వ్యాపారాన్ని సంపాదించింది. జెకోస్లవేకియాలో తయారైన యంత్రాలు లేని దేశం ఇప్పుడు ప్రపంచంలో ఒక్కటి కూడా లేదని చెప్పవచ్చును. అంతేకాక జెక్ ప్లాస్టిక్ వస్తువులు ప్రపంచమంతటిలోకి చౌకగా ఉండటమే కాక, ఉత్తమంగా కూడా ఉన్నవి. అందువల్ల అందులో కూడా జెక్ వ్యాపారం విపరీతంగా పెరిగిపోగలదు."

ప్రపంచబియ్యపు సప్లయి

లండన్, మే 7: "మొత్తంమీద ప్రపంచంలో బియ్యపు కొరత తొలగిపోయిందనీ, దానివల్ల యుద్ధానంతరం ఉన్న విపరీతపు ధరలు ఇకమీద ఉండటానికి అవకాశంలేదనీ స్పష్టంగా తెలుస్తున్నది. ప్రపంచం మొత్తం సప్లయిలను గమనిస్తే ఇట్లా కన్నప్పటికీ, సప్లయిలు అన్నిచోట్లా ఒకటిగాలేవు. దూరప్రాచ్యంలో మటుకు బియ్యపుధరలు కొంచం ఎక్కువగానే ఉండగలవు" అని 'స్టాటిస్ట్' పత్రిక నేడు వ్రాసినది.

"ఈవది పం॥ లలోనూ దూరప్రాచ్య జనాభా ఒక కోటి పెరగటంవల్లనూ, చైనా' బర్మా, పిట్నాంలు యుద్ధపూర్వపు ఉత్పత్తిని అందుకోలేక పోయినందువల్లనూ ఈపరిస్థితి ఏర్పడినది." అని ఆ పత్రిక వివరించింది.

పత్తికంట్రోలుతో వేరుశనగకు లంకె

బొంబాయి మిల్లు యజమానుల సూచన

బొంబాయి, మే 7: "వచ్చేఏటి పత్తి పంట కంట్రోలు విషయమై ప్రభుత్వం చేసిన ప్రకటనవల్ల పరిస్థితి యథాతథంగా ఉండిపోయి రైతులకూ పారిశ్రామికులకూ కూడా ఆర్థికమాత్సర్యాలలో ముంచి వేసినది. ఈవిషయంలో ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతించ గలదు. ముడిపత్తి మాదిరితోపాటుగా వేరుశనగల విషయం కూడా కంట్రోలు విధించటం లేదా అన్నిటిమీద నూ కంట్రోలు ఎత్తివేయటం. ఇందులో ఏది చేసినా, మూడు నెలలకొకసారి పత్తి ఇగటుకట్టలు పట్టి నట్లు కంట్రోలు ధరలు సరిచేయాలి" అని బొంబాయి మిల్లు యజమానుల సంఘం శేఠ్ కస్తూరభాయి ప్రకటనలో సూచించింది.

పుస్తకములు

గ్రామకరణము, మునసబు అండ్ సర్వేపరీక్ష పుస్తకములు కావలసినవారు ఈదిగువ చిరునామాకే వ్రాయవలెను. నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు: ఇట్లు, బాలేమర్తి నరసింహరావు (S/o Late Lakshminarasimham) బాలేమర్రుపోష్టు, గుంటూరు జిల్లా.

ప్రకటన

స్పెషల్ ఆరమ్డు పోలీసుకళిగుంటుకు రెక్రూట్ మెంటు

స్పెషల్ ఆరమ్డు పోలీసు, రెడ్డిహిల్సు (మద్రాసు), వేలూరు, బళ్లారి విజయనగర దళములకు జనవరి రెక్రూట్ మెంటు నిమిత్తము రెక్రూటింగు పార్టీలు జిల్లాలలో త్వరలో సంచారము చేసెదరు.

2 దరఖాస్తులు పెట్టేవారు యీ క్రింద వివరించిన యోగ్యతాంశములను కలిగి యుండవలయును.

(1) దరఖాస్తుదార్లు మహమ్మదీయులుగా నుండకూడదు.

(2) వయస్సు...25 సంవత్సరములలోపల (మిలిటరి సర్వీసుయున్నచో, మినహాయించుకొనవచ్చును)

(3) ఎత్తు—5 అ. 5 అం

(4) ఛాతీ (రొమ్ము వెడల్పు)-31-33అం.

(5) తెలుగు వ్రాయుట, చదువుట తెలిసియుండవలయును.

(3) జీతము రూ 32/ లు మొదలు సంవత్సరమునకు అర్థ రూపాయి చొప్పున 48/లు వరకు మరియు ఆలవెన్సులతో సహా యివ్వబడును.

4 దరఖాస్తుదారు వారి వారి జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు గాని లేదా సమీపములో నుండు జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు గాని దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. లేదా రెక్రూటింగు పార్టీలు జిల్లాలలో సంచారము చేయునప్పుడు వారి సమక్షములో దరఖాస్తుదార్లు హాజరు కావచ్చును.

(సం.) జే. దేవసహాయం,
ఐ జి. ఆఫ్ పోలీస్.

మదరాసు ధరలు

మదరాసు, మే 8:

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ నేల్పుటాప్పుతో సహా రు. 77-11-0 పెట్లా బంగారు తులం 121-2-0 వరాహబంగారు 119 8-0 నీనువెండి తులం 100 కి (రెడి) 191-8-0 వెండి తులం 1-కి 1.15 3.

వంచదార

"ఛకియా"	(2 అంచరు)	92-11-9
"లారియా"	(2 అంచరు)	92-2-6
"వ్యారి"	(2 అంచరు)	89-7-5

సాఫీగా విరేచనం కానప్పుడు

లాగ్జిల్

వాడిచూడండి, అది మంచివాసన గలది. చాకొలెట్ రూపములో సులభమైన విరేచనకారి పిల్ల.

★

బెంగాల్ కెమికల్ కలకత్తా, బొంబాయి, కాన్పూరు

ఏజెంట్లు: ఎన్. దేశాయ్ గొండర్ అండ్ కంపెనీ. 41 బందరువీధి. మద్రాసు.

వింకోలా

పరిశుద్ధమైన టానిక్

విటామిన్ "బి" లో

A SPW PRODUCT

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
స్టాండర్డు ప్రొడక్ట్సు లిమిటెడ్. "కార్నర్ ఎస్టేటు",
79. ఎస్.వి. పెండియన్ వీధి. మద్రాసు 1.

KX-22D-TG

కాస్సెల్స్

సిమెంటెడ్

పంకాలు

కొంచెం శ్రేష్ఠతరం కొన్నట్లే

కాస్సెల్స్ రకాలలో కాస్సెల్స్, ఆనంద్ & లరీ-ఏ. సి. మరియు అజాద్-డీ. సి మోటర్లు కలవు.

డైరెక్టరేట్ జనరల్, ఇండస్ట్రీస్ & సప్లైస్ వారు ఆమోదించినవి.

బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారైనవి.

2 ఏళ్లు పూచీకలవి.

మూన్ బెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్.
మేనేజింగ్ ఏజెంట్లు:
కాస్సెల్స్ లిమిటెడ్,
సబ్జీమండీ, ఢిల్లీ.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

మెసర్సు మురుగప్ప ఏజెన్సీస్ లిమిటెడ్, 106, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
ఫోన్: 2941, గ్రామ్: "EMAGENCYS"

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర ఏరియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

మెసర్సు లలితా ప్రసాద్ అండ్ కంపెనీ, విజయవాడ.

మద్రాసు స్టాకిస్టులు:

మెసర్సు ఎం. టి. రాజన్ అండ్ కో, 195, నేతాజి సుభాషచంద్రబోస్ రోడు, మద్రాసు. ఫోన్: 2175.

తిరుచినాపల్లి, కోయంబత్తూరు జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:

మెసర్సు చెయిన్స్ లిమిటెడ్, నం 35, చైనాబజారురోడ్డు, తెప్పకులం పోస్టు, తిరుచినాపల్లి

పంజాబ్ మెయిలు ప్రమాదంలో 8 మంది మృతి

100మందికి గాయాలు

హాల్డ్వాని, మే 7: కలకత్తానుండి అంబాలా వాయే పంజాబు మెయిలు లహాబన్ వద్ద నిన్నరాత్రి 1 15 గంటలకు పడిపోయినందుకు ఫలితంగా 81 మంది చనిపోయి, 100 మంది గాయపడ్డట్టు అధికారికత్యా ప్రకటించబడింది. ఈ ప్రమాదం కలకత్తాకు 206 మైళ్ళ దూరాన జరిగింది. కాని అల్లరులో ప్రయాణీకులు గాయంకాకుండా తప్పించుకొన్న బీహారు మంత్రి అబ్దుల్ కాయం అన్సారీ చెప్పిన దానిని బట్టి చనిపోయిన వారి సంఖ్య నూరుకు పైగా ఉన్నట్టు స్పష్టమవుతున్నది.

రైలుప్రమాదం గురించి కలకత్తా రైల్వేల కట్టెకు గీలేమన్న ఆఫీసరు నేటి సాయంకాలం 2 గంటలకు కలకత్తాలో ఈ దిగువ ప్రకటన చేశాడు:

"శనివారం సాయంకాలం కలకత్తా నుంచి బయలుదేరిన పంజాబు మెయిలు కలకత్తాకు 206 మైళ్ల దూరాన జసీడీ, సిమ్తులా మధ్య ఈస్టిండియన్ రైల్వే పెయిసులైనుమీద రాత్రి 1-15 గంటలకు ప్రమాదానికి గురిఅయినది. ఇంజను, దాని వెంటనున్న మూడు పెట్టెలు పట్టాలు తొలగి తలకిందైపోయినవి. ఒక పెట్టె (తిపాలాలు కొనిపోయేది) పట్టాలు తప్పినది. మరి రెండు పెట్టెలు కొద్దిగా పట్టాలు తొలగినవి.

"ప్రమాదం జరిగినచోటికి అనేక ప్రాంతాలనుండి రైళ్లు సహాయార్థం పంపబడినవి. గాయపడినవారు వైద్యసాహాయం అనేష్టి! పంపబడి దేవఘర్ సివిలు ఆస్పత్రిలో చేర్చబడ్డారు. ఈ కింది అయిదుగురు మాత్రం మధుపూరు రైల్వే ఆస్పత్రిలో చేర్చబడ్డారు: (1) ఎం ఎస్. ఫార్వర్డ్ మెయిలు డ్రైవరు, (2) మహమ్మదు సులేమాన్, రెండవ ఫైర్మన్, (3) జగన్, గోరఖ్పూరు, (4) మహేంద్ర పాండే, చప్రాబల్లా, (5) విశ్వనాథ్ సింగు, బలియా జిల్లా. కలకత్తాకు చెందిన కే. కే శ్రీనివాసన్ కూడా గాయపడినవారిలో ఉన్నాడు. ఈయన కలకత్తాకు చేర్చబడినియాల్లాలోని బి. ఆర్. సింగ్ ఆస్పత్రిలో చేర్చబడ్డాడు.

"ఈస్టిండియా రైల్వే జనరలు మేనేజరు ఉన్నత రైల్వే అధికారులతో సహా కలకత్తానుంచి నేటి ఉదయం ప్రమాదం జరిగినచోటికి బయలుదేరాడు రైళ్లరాకపోకలు ఒక లైనుమీద సాగుతున్నవి. (పక్కే పాయ్యే రైళ్లకు వేరు వేరు లైనులున్నవి.) ప్రమాదకారణం అన్వేషించబడుతున్నది."

సహాయ చర్యలు

సూర్యోదయం లగాయతు సహాయ చర్య లారంభమైనవి. దొరికినంతవరకు ప్రయాణీకుల సొత్తు ఒకచోట భద్రపరచబడింది. మృతస్త్రీల ఆభరణాదులు జాబితా చేయబడి ఇబు దివిజనలు ఆఫీసరు పరం చేయబడినవి. చనిపోయిన ఒక వ్యాపారస్థుడి వద్ద 10,000 రూపాయల నగదు 6,000 రూపాయల డ్రాఫ్టు దొరికినవి.

"ప్రమాదం దుశ్చర్య ఫలితమే"

బీహారుకు చెందిన ఏ. కే. పి. సిన్హా అనే సి. ఐ. డి. అధికారి నేటి ఉదయం ప్రమాదం జరిగిన స్థలం చూసి ఇక్కడకు వచ్చి, సాయంకాలం 3 గంటల వరకు 67 శవాలు పైకి తీయబడినవనీ, మనుష్యుల వల్ల అయినంతవరకు ఆప్రదేశం బాగుచేశారనీ, మిగిలినవని శ్రేణులవల్ల జరగవలసి ఉన్నదనీ చెప్పారు. ఫిష్ప్లేటు తొలగించబడిందనీ, ఒకపట్టా రెండు చివరలా విడదీయబడి కొద్దిగా లోనికి జరపబడిందనీ, ఇదిఎవరో బుద్ధిపూర్వకంగా చేసిన పనే అనటానికి సందేహం లేదనీ ఆయన అన్నారు. ఇది కమ్యూనిస్టులపనే అయి ఉంటుందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేదు.

బీహారు గవర్నరు ఎం. ఎస్. ఆనే దేవఘర్ సబ్ డివిజన్లో ఆఫీసరుకు రైలు ప్రమాదంగురించి తనసంతాపం తెలుపుతూ తంతి పంపారు.

కే. సంతానం

రైల్వేల స్టేటుమంత్రి కే. సంతానం, రైల్వేబోర్డు సభ్యుడు ఎస్. ఎస్. పసిట్టు గార్లు ఢిల్లీనుంచి విమానంమీద నేడు కలకత్తాకు బయలుదేరారు. అక్కడినుండి వీరు ప్రమాదం జరిగిన చోటికి పోతారు.

అక్షరాల నిజమైన అన్సారీ మాటలు

బీహారు పునరావాసశాఖామంత్రి అబ్దుల్ కాయం అన్సారీ రైలు ప్రమాదంనుండి గాయపడకుండా బయటపడడం చాలా దైవికం. ఆయన ఎక్కిన పెట్టెపు నాతునకలై పోయింది.

అక్రితం సాయంకాలం రైలు ఎక్కక పూర్వం మధుపూరులో ఉపన్యసిస్తూ ఆయన "మంత్రులకు పాయుధ రక్షణ ఇచ్చాలేగాని ఏది మరొక విధంగా తలిస్తే పిస్తోళ్లు ఎవరినీ రక్షించలేవు. భగవంతుడు ఆయుర్దాయం ఇస్తేమనిషి ఎటువంటి ప్రమాదంనుంచి అయినా సురక్షితంగా బయటపడగలడు" అని చెప్పిన మాటలు అక్షరాలా నిజమైనవి.

రైలు ప్రమాదాలనుగురించి రవాణాశాఖామంత్రి రేడియో ప్రసంగం

నేటిరాత్రి 8.45కు ఢిల్లీ ఆలిండియా రేడియోలో "ఇటీవల రైలు ప్రమాదాలు" అనే విషయమై రవాణా శాఖామంత్రి ఎస్. గోపాలస్వామి అయ్యంగారు ప్రసంగిస్తారు.

గుడ్సుబండి ప్రమాదం

రాజోలు, మే 7: నేడు తెల్లవారుజామున 3.10 గంటలకు ఇక్కడికి 156 మైళ్ళదూరాన ఉన్న జాన్నగరు రైల్వే లైనుపై సూపాబల్లా - ధితీయాలమధ్య స్టేషనులో గుడ్సుబండి తాలూకు 13 పెట్టెలు పడిపోయి తగిలిపైనవి. ప్రమాద కారణం బయలుపడలేదు. ఎవరికీ ప్రమాదం జరగలేదు.

లారీకిందపడి ముగ్గురి దుర్మరణం

బెంగుళూరు, మే 6: నిన్న బెంగుళూరు సిటీ రైలుస్టేషన్ సమీపంలో ఒక ఖాళీలారీ డీకొనడంవల్ల సైకిళ్లమీద పోతున్న ముగ్గురు మరణించారు. ఆ సందర్భంలోనే గాయపడిన ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. లారీ డ్రైవర్ పరారీ అయినాడు.

"నెహ్రూ లియాకత్ ఒడంబడికను కార్మికులందరు బలపరచాలి"

హింద్ మజ్దూర్ సభ ఉద్బోధ

నిరుద్యోగ సమస్యా పరిష్కారానికికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగుచర్య తీసుకోవాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 7: గత రెండురోజులనుండి ఇక్కడ సమావేశమవుతున్న హింద్ మజ్దూర్ సభవారు నేడు, ఇండియాపాకిస్తాన్ సమస్యలు 'సోషలిస్టు ప్రతివదిక'మీదనే శాశ్వతంగాపరిష్కరించబడగలవని ఉద్ఘాటిస్తూను, నెహ్రూ లియాకతాలీ ఒడంబడికను దేశంలో గల కార్మికులందరు బలపరిచి దేశంలోని మైనారిటీవర్గాలకు సమానావకాశాలతో సురక్షితమైన వాతావరణం ఏర్పాటు చేయుటలో సహాయపడవలసిందని ఉద్బోధిస్తూ ఒకతీర్మానంచేశారు.

భారత ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక విధానం పరిఅయినది కాదనీ, దీనిని మార్చు చెయ్యటానికి కార్మికులందరు సంఘటితపడి ఐకమత్యంతో కృషి చెయ్యవలసిందనీ ప్రభుత్వ ఆర్థిక విధానం మారనంతవరకు ప్లానింగ్ కమిషన్ వల్ల ప్రయోజనమేమీ లేదనీ వేరొక తీర్మానం చేశారు. దేశంలోని నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ, యిటీవల పనినుండి తొలగించబడిన వారినందరినీ తిరిగి తీసుకోవాలనీ, ముఖ్యపరిశ్రమలను జాతీయం చెయ్యాలనీ, మూసివేస్తామని బెదిరించుచున్న పరిశ్రమల మానేజిమెంటును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ కోరారు. కార్మికులకు గృహవసతి, సంఘటనా, మొదలగు సమస్యల మీదకూడ కొన్ని తీర్మానాలు చేశారు. ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులను సమావేశ పరచి, ప్రభుత్వ ట్రేడ్ యూనియన్ బిల్లు వల్ల వారికి కలుగు అసౌకర్యాలను తొలగించుటకుగాను తీసుకోదగు చర్యలనుగురించి కార్యక్రమం నిర్ణయించుటకు గాను సభ ప్రధాన కార్యదర్శికి అధికార మొసంగబడింది. కార్మికులు మత ప్రాబల్యానికి లోనుగాకుండా, ఐకమత్యంతో నుండవలసిందని విజ్ఞప్తి చేశారు. హిందు మజ్దూర్ సభను అంతర్జాతీయ స్వతంత్ర ట్రేడ్ యూనియన్ల కూటమితో అనుబంధం చెయ్యటానికి నిర్ణయం చేశారు.

భారత పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన కార్మిక సంబంధాలబిల్లు, ట్రేడ్ యూనియన్ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, యివి ప్రస్తుత రూపంలో కార్మికుల హక్కులకు పూర్తిగా విరుద్ధంగా నున్నవనీ వాటిని తక్షణం ఉపసంహరించాలనీ మహాసభవారు తీర్మానించారు.

పాకిస్తాన్లోని ట్రేడ్ యూనియన్ల పరిస్థితులను అవగాహన చేసుకొనటానికి, అక్కడి కార్మిక సంఘాలతో సన్నిహిత సంబంధం నెలకొల్పటానికి ముగ్గురితో కూడిన ఒక సంఘాన్ని పంపటానికి సభవారు నిర్ణయించారు. ఎస్. ఎం. జోషి నాయకులుగా నుండే యీ సంఘంలో మిస్ మనిజెక్ కారా, అశోక మెహతా ఉంటారు.

కొత్తపంథాల్సరానికి హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడుగా ఆర్. ఎస్. రూయికర్ ఉపాధ్యక్షులుగా శిరనాన్, బెర్జీ, మిస్ మనిజెక్ కారా, ఆర్. ఎ. కేత్కిర్, గార్లు ప్రధాన కార్యదర్శులుగా అశోక మెహతా, సంయుక్త కార్యదర్శులుగా జి. జి. మెహతా, కె. కె. కేడిల్కార్, గార్లు కోశాధిపతిగా వి.వి. కర్నిక్ ఎన్నికయ్యారు. కార్యవర్గసభ్యులు, పీటర్ ఆల్వారిస్, అధీర్ బెనర్జీ, పి.చిన్నాకొరైదివకర్ దేశాయ్, మున్షీ అహమ్మద్ దిన్. హెచ్. ఆర్. గోఖ్లే, బి. డి. జోషి వి. వి. కులకర్ని, జతీన్ మిత్రా, రాజినిముఖర్జీ జయప్రకాశ్ నారాయణ్, ఎన్. వి. ఫాడ్కే, ఆనాబోనీపిళ్లై, టి ఎస్. రామానుజం, బి. ఎస్. మహాదేవసింగ్ బసవావ్ సింగ్ గారలు.

హూవర్ సూచనకు నెహ్రూ ప్రాతికూల్యం

(1 వ పేజి తరువాయి)

అనుభవాలను మనం చవిచూడవలసి ఉంటుంది. ఘోరప్రమాద పరిస్థితుల నెదుర్కోవలసి ఉంటుంది.

అసలు ఏకప్రపంచ నిర్మాణాశయానికి —ఈఆశయం యింతలో సిద్ధించే ఆశ లేకపోయినా — ఐక్యరాజ్యసమితివంటి ఒక సంస్థ ఉండటం అవసరం. ఏదో ఒక సిద్ధాంతాన్ని లేదా ఒక మార్గాన్ని ఖచ్చితంగా అంటిపెట్టుకొని ప్రపంచ సమస్యలను పరిష్కరించగలమని అనుకోవడం, గత చరిత్ర నేర్పిన గుణపాఠాలను విస్మరించుట వాస్తవిక నీతికతులను గ్రహించలేకపోవుటగాక పేరిమొగాను.

ఇప్పుడు అనుసరించే మార్గము ఎంత కంటకాకీర్ణమైనా, అన్ని రాజ్యాల సహకారంతో ముందుకు సాగిపోవుటకు పదే పదే ప్రయత్నించుట ఉత్తమం. ఈ ప్రయత్నంనుండి పరమించామంటే, మరో ప్రపంచయుద్ధానికి సన్నద్ధమవడం, తుదకు, ఆ యుద్ధం ప్రజ్వలించడం సంభవిస్తుంది ఐక్యరాజ్యసమితిని విభాగించాలనీ లేదా పూర్తిగా నిర్మించాలని, అధికారికత్యా ప్రతిపాదనవస్తే, ఇండియా మొదలైన రాజ్యాలవైఖరి యేమిటి? అని ప్రశ్నించగా పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"నేటి పరిస్థితుల్లో ప్రపంచాన్ని పరస్పర శతృత్వం గల రెండు రాజ్యకూటములుగా విభాగించడం మిగత రాజ్యాలన్ని యేదో ఒకకూటమిలో చేరిపోవడం తప్పనిసరి అని భావిస్తున్నారు. అలాంటి శతృత్వం ఉన్నమాట నిస్సంశయము. అయితే ఈ భిన్నరాజ్య కూటములలోనేనిలోనూ చెరుటకు అనేక రాజ్యాలు నిరాకరిస్తున్న వనుటలో గూడా సందియంలేదు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులచూచినా, లేక తమ భవిష్యత్తు విషయం ఆలోచించుకొన్నా, యిలా యేదో ఒక కూటమిలో చేరవలసిన అవసరంలేదని అనిపిస్తుంటున్నాయి. కనక, అవి యెందులోనూ చేరక, త్రైకంగా ఉండుటలో తమ విశిష్ట తను కాపాడుకొంటూ తమ అభిప్రాయాలను యథేచ్ఛగా వ్యక్తీకరిస్తూ, తమ మనస్సులో పెట్టుకొన్న ఆశయాలకోసం కృషిచేస్తవని.

ఐక్యరాజ్య సమితికి మూలమైన స్వభావాన్ని పూర్తిగా నిలుపుటకు ప్రయత్నిస్తే శాంతి సాధనకు యింతకన్నా ఎక్కువ కృషిపలిపే బలీయమైన సంస్థ మరియొక సమితి యేర్పడకపోగా, యిప్పుడు కొంత ప్రయోజనకరంగా ఉన్న యీ సమితి విచ్ఛిన్నమైపోవడం తటస్థిస్తుంది.

కాబట్టి, ఏ స్వతంత్ర రాజ్యాన్నైనా ఐక్యరాజ్య సమితినుండి తొలగించడం అనివేక్షమైన, హానికరమైన పనిగాక మేరేమీగాదు.

దాళవా సాగు భూములపై జుల్మానాలు

ఆర్. రామలింగ రాజుగారి విజ్ఞప్తి

రాజోలు, మే 5: గోదావరి కేంద్ర డెల్టా నీటిపారుదల సలహాసంఘ అధ్యక్షుడు రుద్రరాజు రామలింగరాజుగారు ఈ దిగువ ప్రకటన గావిస్తున్నారు:

తుపాను మూలంగా ఈ సంవత్సరం ప్రథమపంట తాలూకు పరిపైర్లకు-ముఖ్యంగా రాజోలు, అమలాపురం తాలూకాలలో విశేషనష్టం వాటిల్లింది. ఈవిధంగా నష్టపడ్డ భూములకు దాళవా సౌకర్యం కలిగించి పేదల రైతాంగానికి తగు సహాయం చేయుదుమని ప్రభుత్వం వాగ్దానం చేసింది. అవసరమైతే తుపాను నష్టం లేని కొన్ని ప్రాంతాలలో "దాళవా ఏరియా"ను తగ్గించి నష్టానికి గురియైన భూములకు అదనపు దాళవా సౌకర్యం కలిగిస్తామనికూడా ప్రభుత్వంవారు వాగ్దానం చేశారు.

కాని ఈ వాగ్దానంనమ్మి కొంతదూరం చెందిన రైతాంగం చివరకు నిరాశ చెందక తప్పిందికాదు. కొంతవరకు మాత్రమే అదనపు దాలవా సౌకర్యం కలిగించబడింది. కాని ప్రభుత్వం మొదట్లో వాగ్దానం చేసినట్లు ఏ ఇతర ప్రాంతాల్లోనూ దాళవా ఏరియాను తగ్గించడంకాని ప్రథమ పంటపూర్తిగా దెబ్బతిన్న అన్నిభూములకు దాళవాసౌకర్యం కలిగించడంగాని జరగలేదు. ఉప్పుకరటం ప్రాకిన కొన్ని గ్రామాల భూములకు కూడా దాళవాసాగుకు ప్రభుత్వ అంగీకారం లభించలేదు.

ప్రథమ పంట పూర్తిగా దెబ్బతిని జీవనాధారంపోయిన రైతాంగం ప్రభుత్వ అంగీకారం లభించకపోయినా దాళవా సాగుకు ఆయత్తం కాక గత్యంతరం లేకపోయింది. సెంట్రల్ డెల్టాలో యీ విధంగా అనధికారంగా సాగుచేయబడ్డ భూముల విస్తీర్ణం రెండువేల ఎకరాల వరకూ వుంటుంది. ఒకకాల్వ తాలూకు ఒకవైపు భూములకుకాని, లేదా చివర భూములకుకాని ప్రభుత్వం దాళవా సాగుకు అనుమతించి అదే 'కాలవ' తాలూకు మిగతా భూములకు అనుమతి నిరాకరించిన సందర్భాలు అనేకం వున్నాయి. ప్రక్కభూములు సాగుబడి చేయబడుతూ వుంటే మిగిలిన భూములకూడా 'దెబ్బ' తిగిలి మెట్టపైర్లు ఎంతమాత్రమూ ఫలించవడం అందరికీ విదితమేకదా! అనధికారంగా సాగుచేయబడిన భూములు దాదాపుగా అన్నీ ఈ తరహాకు చెందినవే.

అనధికారంగా సాగుచేయడంవల్ల సాగుబడి విస్తీర్ణం పెరిగి నీటిసప్లయి సక్రమంగా జరుగక అన్ని భూములలోని పంటలు పాడైపోతాయని ప్రభుత్వంవారి వుద్దేశ్యం. ఈ ఉద్దేశ్యంతోనే అనధికారముగా సాగుచేసిన భూములకు మామూలు శిస్తులతో బాటు కొంత 'జుల్మానా' ని విధించి వసూలు చేస్తూ తద్వారా అనధికారంగా భూములు సాగుచేయకుండా ప్రభుత్వంవారు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వోద్దేశ్యం ఎంత సహేతుకమైనదైనా ఈసంవత్సరం నీటి సరఫరా బహుపుష్కలంగా జరగడంవల్ల దాళవాపైర్లు అన్నీ చాలాబాగా ఫలించినవి. అనధికారంగా సాగుచేయడంవల్ల తమ భూములు నీరులేక నష్టపోయినవని 'దాళవజోన్'లో గల ఏ రైతూ పి. డబ్ల్యు. డి. వారికి ఫిర్యాదు చేసివుండలేదు.

ఈ ప్రత్యేక పరిస్థితులను పురస్కరించుకొని ఈ సంవత్సరం అనధికారంగా సాగుచేసిన భూములకు ఏ జుల్మానా నాలేకుండా రద్దుచేసి మామూలు దాళవా శిస్తులనే వసూలు చేయాలని తద్వారా పీడిత రైతాంగంపట్ల ప్రభుత్వం తన కనీస కర్తవ్యాన్ని నెరవేర్చవలసిందిగా కోరుచున్నాను.

నెల్లూరు వద్ద బస్సు ప్రమాదము

మదరాసు వ్యాపారస్థుని మరణం

నెల్లూరు, మే 6: నిన్నటి దినం కావలి నుండి నెల్లూరుకు వస్తూ ఉన్న 678 నెం, బస్సు దారిలో కొడలూరు, రాజపాళెం గ్రామాల మధ్య రైలు గేటు కొట్టుకొని అందులోని ప్రయాణీకులకు గాయములు తగిలినవి. దెబ్బలు తగిలిన వేదూరు సాంబయ్య, (మదరాసు వ్యాపారస్థుడు) యం. వీరయ్యగార్లను నెల్లూరు ఆసుపత్రిలో చేర్చిరి

నేడు నెల్లూరు ఆసుపత్రిలో సాంబయ్యగారు చనిపోయిరి. పోలీసువారు ఈ కేసును విచారించుచున్నారు. (స్వ వి)

ఇండో-చైనాపై అచిసన్-షూమన్ చర్చలు

పారిస్‌కు అమెరికా విదేశాంగమంత్రి రాక

పారిస్, మే 7: అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ వాషింగ్టన్ నుంచి ఈవేళ విమానంమీద పారిస్‌వచ్చాడు. పాశ్చాత్యరాజ్యాల విదేశాంగ మంత్రులు తమలో తాము వివిధ సమస్యలపై చర్చలు జరుపుకొని సమిష్టి విధానాన్ని నిర్ణయించుకోటానికి ప్రయత్నిస్తారు.

డీన్ అచిసన్ ఈవేళ పారిస్‌లోని అమెరికన్ ప్రతినిధులతో చర్చలు జరుపుతాడు. రేపు ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్‌ను కలుసుకొని ఇండోచైనా విషయమై సంప్రతింపులు జరుపుతాడని ఫ్రెంచి అధికారవర్గాలు చెప్పుకొంటున్నవి. మంగళవారంనాడు పారిస్‌నుంచి లండన్ వెళ్లి, అక్కడ బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్‌తో ఏకాంతంగా చర్చలు జరుపుతాడు; ఆ తర్వాత బుధవారంనాడు విదేశాంగ మంత్రిత్రయ సమావేశం జరుగుతుంది.

అచిసన్ భార్య, అమెరికన్ విదేశాంగశాఖ ఉన్నతోద్యోగులు 8 గురు, డీన్ అచిసన్‌తోకూడా విమానంలో వచ్చారు.

ఇండోచైనాలో సైనికవ్యయం కింద ఇప్పుడు ఖర్చుపెడుతున్నది చాలదనీ, అమెరికా పాలిన 50 కోట్ల డాలర్లయినా సహాయం చేస్తేనేగాని ఇండోచైనాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణగార్చటం సాధ్యంకాదనీ రాబర్టు షూమన్ రేపటి సమావేశంలో డీన్ అచిసన్‌కు విన్నవిస్తాడు.

వీత్నామ్‌పై ఫ్రాన్సు ఇంకా లగినంత స్వాతంత్ర్యం ఇవ్వలేదన్న విమర్శకు కూడా షూమన్ రేపటి సమావేశంలో జవాబివ్వగలడు.

బ్రిటిష్ పత్రిక వ్యాఖ్య

లండను, మే 7: అమెరికా, బ్రిటను, ఫ్రాన్సుల విదేశాంగ కార్యదర్శులు ఈ వారం ఇక్కడ సమావేశమై చర్చించే సమస్యలన్నిటిలోకి అతిజరూరైనదీ, క్లిష్టమైనదీ అని "సండే డిస్పాచ్" పత్రిక అంటున్నది.

"సైనిక రక్షణలు దుర్బలంగా ఉన్నకారణంచేతనే నిశితమైన అట్లాంటికు విధానం అవలంబించడానికి యూరపు జంకుతున్నదని ఫ్రాన్సువారు తెలుపుదురు. ఫ్రాన్సు ఇండోచైనా భారం మీదవేసుకొనడం వల్ల ఈ దౌర్బల్యం మరింత అయింది.

"బావోదాయ్ ప్రభుత్వం అంతమైనట్లే బ్రిటను భావిస్తున్నది. ఇండియా బర్మాల విషయంలో బ్రిటను అనుసరించిన విధానాన్నే ఫ్రాన్సు అనుసరించక పోవడం పొరబాటయింది.

"కాని ఇండోచైనా పోయినట్లయితే ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టుల పురోగమన వేగం హెచ్చి మన బాధ్యత భారీగా ఉన్నదేశాలు వెంటనే కమ్యూనిస్టు దాడులకూ, విజయానికీ గురికాక తప్పదన్నది గుర్తించక పీలులేదు. మనం ఏది అర్థం భావించాలి? దాన్ని ఎలారక్షించాలి? మలయాకూ ఇండోచైనా కూ వ్యత్యాసమేమిటి?" అని ఈ పత్రిక అడుగుతున్నది.

"సండే అబ్జర్వరు పత్రిక యొక్క రాజకీయ విలేఖరి, లండను సమావేశంవల్ల అట్లాంటికు రక్షణకు, ఆగ్నేయాసియాకు సంబంధించిన ప్రాథమిక సమస్యలకు పరిష్కారమార్గం ఏర్పడుతుందన్న ఆశలాంతి సన్నగిల్లిందన్నాడు.

ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే చాలా పెద్దమొత్తాలు పెట్టుబడి కావాలి. ఇందులో ఎక్కువభాగం అమెరికా అచ్చుకోవాలి. కాని దీనికి అమెరికాపాలన శాఖ ఒప్పుకొనే ఆశలేదు.

"సండేటైమ్సు" పత్రిక రాజకీయ విలేఖరి ఈ విధంగా వ్రాశాడు. "పశ్చిమ రాజ్యాల సమష్టి బలాలు పెగం అభివృద్ధికాని పక్షంలో రష్యాతో త్వరలో యుద్ధం జరగవచ్చు. ఇప్పటి ఆంచనాలను బట్టి 1953 నాటికి రష్యా పెద్ద ఎత్తున యుద్ధం చెయ్యగలుగుతుంది. ఈ కారణం ప్రోద్బలం చేతనే ఈ వారం లండనులో సంప్రతింపులు జరుగుతున్నవి"

భారత-పాకిస్థాన్ చరిత్రలో నూతనాధ్యాయం

(1-వ పేజి తరువాయి)

దని, బీగం లియాఖతాలీ అన్నది.

జార్జి మెఘీ మాట్లాడుతూ, ఆదికాలములో అమెరికా ఎదుర్కోవలసివచ్చిన సంకటాలు యిబ్బందులను సమస్యలను, యిప్పుడు పాకిస్థాన్ యెదుర్కొంటున్నదని అన్నారు. రూజ్‌వెల్టుపతి మాట్లాడుతూ, భారతఖండ వ్యవహారాలలోఎప్పుడూ తనకు ఆసక్తిఎక్కువగానే ఉన్నదని తనతండ్రి పూర్వం ఇండియా వెళ్ళినపుడు వ్రాసిన ఉత్తరాలను తమ చిన్నతనంలో చదివినట్లు యిప్పటికీ జ్ఞాపకమున్నదని అన్నది.

ఈ అరగంట టెలివిజన్ కార్యక్రమం రూజ్‌వెల్టు కొమారుడు ఎలియట్ రూజ్‌వెల్టు నడిపాడు.

సంపాదక లేఖలు

గోదావరి స్టేషనులో ప్రయాణీకుల ఇబ్బందులు

ఆర్యా,

గోదావరి స్టేషనులో ప్రతిరోజూ సుమారు అయిదారు వేలమంది ప్రయాణీకులుంటారు. వారంతా స్టేషనులో మంచినీటి సౌకర్యం లేక యీ వేసవికాలంలో చాలా యిబ్బంది పడుతున్నారు. స్టేషనులోని కుళాయిలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు కట్టివేస్తారు. అందువల్ల ప్రయాణీకులకు మంచినీటి సౌకర్యం కల్గించు ఏర్పాటేదైనా రైల్వేవారు వెంటనే చేయుట అవసరం.

డి. కృష్ణమూర్తి,
రాజమండ్రి.

స్వదేశీ పెన్సిళ్లు

ఆర్యా,

మన రాష్ట్రమున షుమారు ముప్పదేండ్ల నుండి పెన్సిళ్ళ కర్మాగారము ఉండి యున్నది. అది ప్రభుత్వ యాజమాన్యములో నున్న సంగతి సువిదితము. ఈ కర్మాగారములో తయారైన "స్టార్ ఆఫ్ ఇండియా" పెన్సిళ్లు ఒకప్పుడే విధముగ నున్నప్పటికిని, ఇప్పుడు తయారగునవి కెనడాయు. యస్. ఎ. లలో తయారగు పెన్సిళ్ళకే మాత్రము తీసిపోవు (యుద్ధానంతరము బ్రిటేనియా పెన్సిళ్లు వచ్చుట లేదు.) మద్రాసులోని యీ పెన్సిళ్ళ కర్మాగారము వారి హెచ్. బి. రకముగాని, కాపీయింగ్‌గాని, రంగు పెన్సిళ్లుగాని, అన్నియు విదేశీ నాణ్యతను తలదన్నుచున్నవి ఈ పెన్సిళ్లు ఏ కారణముల్లనో నాల్గయిదేండ్ల నుండి బజారులో దొరకుట లేదు. స్వదేశీ వ్యామోహము గల మా బోటి వారికిది పెద్ద సమస్యయైనది. ఇది ప్రస్తుతము సర్కారు కచేరీలలో సమస్తాల చేతులలోనే కనపడుచున్నవి.

స్వాతంత్ర్య మనతరించి నాల్గేండ్లయినను కేంద్రప్రభుత్వంవారేమి, రాష్ట్రీయ ప్రభుత్వమేమి ఏ కేవో నూతన ప్రణాళికలు కాగితములపై సృష్టించుటయు, రైళ్ల యింజన్లను, మోటారు కార్లను, విమానములను, సైకిళ్లను, గడ్డినేయి, ఇత్యాది వస్తువుల నుత్పత్తిచేయు ఫ్యాక్టరీల గురించి ఆలోచించుటయు జరుగుచున్నది. అతి సామాన్యవస్తువగు పెన్సిలు నుత్పత్తిచేయు కర్మాగారముల ఊసెత్తరు. ఉన్న పైకర్మాగారమునైన ప్రస్తుతావసరములకు దగినట్లు అభివృద్ధి చేయుపథకముల నిర్మించి వస్తూత్పత్తిని ద్విగుణీకృతము చేసిన ప్రస్తుతము విదేశీకంపెనీలు కొల్లగొట్టు లక్షల కొలది డాలర్లు మిగులునగదా.

లోగడ కలకత్తానుండి యస్. యన్. గుప్తుసన్సు వారి పెన్సిళ్లుగూడ మన ప్రాంతములగను బకుచుండెడివి. కాని యిప్పుడు మద్రాస్ స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లే ఉత్పత్తిపోను చున్నవి. వీరివైనను రంగు పెన్సిళ్లు మాత్రము సక్రమముగా గను పడుచున్నవి. దీనినిబట్టి ఈ ఫ్యాక్టరీ వారి పరుకు ప్రభుత్వావసరములకే పరి పోవుచున్నటును, మార్కెటులోని యవసరములు తీర్పజాలనట్లును ఊహించవలసి వచ్చుచున్నది. ప్రభుత్వము ప్రజాహితమును, స్వయంసమృద్ధి సూత్రమును గౌరవించి, అమలు జేయదలచిన, ఉన్న ఫ్యాక్టరి సంస్కరించి ప్రజావసరముల తీర్పవలసిన బాధ్యతను వహింపవలెను. అట్లు వారిని కర్తవ్యతాన రక్తులుగ చేయవలసిన భారము మన కాంగ్రెసు శాసన సభ్యులదైయున్నది, స్వదేశీవస్తు దీక్షాపరుల కిది పరీక్షా సమయము.

జి. యస్. కుటుంబరావు
గుంటూరు.

వేదాధ్యయనము

ఆర్యా!

ప్రజా ప్రభుత్వము, ప్రాచీన సంస్కృతి పట్లను, ఆధ్యాత్మిక చింతనలపట్లను, ఆర్యధర్మములను, సత్యి, అహింస, పరమత సహనముపట్లను, నన్ని విధముల భారతదేశ సంస్థలన్నిటి కన్నయభిమానముజూపుటయే గాక, క్రియారూపముగ కూడ ఆత్మ సౌస్థిల్యతను ప్రదర్శింపు కొనుచున్నది.

అట్టి ఈ ప్రభుత్వము దైవదత్తములగు వేదములను విద్యాలయము లందు గరపవలసిన అవసరమును గుర్తింప కుండుట శోచనీయము.

పాఠశాలలు మొదలు, కళాశాలలు వరకుగల విద్యాసంస్థలలో ఋగ్, యజు, సామ, అథర్వణములు, నాలుగు, అనిమాత్రము తెలియజెప్పుటయే యాచారమయ్యెను గాని యందలి భావార్థ స్వరూపములను, శాఖాపాఠములను మన విద్యార్థులకు తెలియ జెప్పుటకు తగు సావకాశము నేడు మృగ్య మయ్యెను.

కాన ప్రభుత్వమువారు చతుర్వేదము, ఉపవేదములు, స్మృతులనుగూడ, ప్రాచ్య భాషలను గరపు విద్యాలయము లందేగాక సెకండరి ఫౌశాలలు కళాశాలలలో గల విద్యార్థులకుగూడ, జాతి, నుత, కుల, వివక్షతలు వదలి యైచ్ఛికముగ గరపుచు; ఘన, జట, క్రమాంత స్వాధ్యాయ పరులగు పంక్తి ప్రకాండులకు నీవిద్యాలయము లందు తగు వేతనములనిచ్చి యీ లోపమును భర్తీచేయుదురని విన్నవించు చున్నాను.

ఇట్లు
మండ పురుషోత్తము,
జంగారెడ్డిగూడెము.

* * *

చంద్రకాంతిలో మార్పు

ఆర్యా,

శ్వేతపౌర్ణమి నుంచి చంద్ర బింబము కాంతిహీనముగాను, ఎర్రగాను వుంటున్నది. వన్నెలకూడా అదే విధముగా నున్నది.

సూర్యకాంతి కూడా కళాహీనముగా వున్నది. దీనికి కారణము తెలిసినవారు తెలుపగోరు చున్నాను.

ఇట్లు
మ. వేంకటరాజు

కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

కాళేశ్వరరావుగారి హస్త ప్రకటన

విజయవాడ, మే 7: ప్రకాశంగారిపై తీసుకోవలసిన క్రమశిక్షణ చర్య నోటీసును కాంగ్రెసు కార్యవర్గం ఉపసంహరించుకొన నిశ్చయించటం 'రాజనీతిజ్ఞతకు విజయం' అని అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడొక ప్రకటన చేశారు.

యుక్తాయుక్త వివేకం, ఐకమత్యం మద్రాసు కాంగ్రెసువాదులకు, ముఖ్యంగా ఆంధ్రకాంగ్రెసువాదులకు తిరిగి రాగలదనే ఆశకు కాళేశ్వరరావుగారు వెల్లడించారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెసు తప్పక గెలుపొందగలదనికూడ